# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 29, డిసెంబర్ 2025 16 పేజీలు




మంత్రి సీతక్క ఇలాఖాలో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..

ఇట్లా అయితే మేడారం జాతరకు వచ్చేది ఎట్లా...?

జిల్లా కలెక్టర్ చొరవతో రోడ్ల మరమ్మతులకి 70 లక్షల నిధులు.

పత్తాలేని అధికారులు..ప్రజాధనం గుత్తేదారు పాలు..

నాసిరకంగా రోడ్ల మరమ్మత్తులు అధికారుల పర్యవేక్షణలో నిరక్ష్యమ్లే..పర్శిక సతీస్ఏఎస్పీ జిల్లా అధ్యక్షులు



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** మేమింతే మా తీరింతే అంటూ... జిల్లాలో కొందరు ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యపుతనానికి నిలువుటద్దంలా నిలుస్తున్నారు.నాసిరకంగా రోడ్లమరమ్మతు పనులు చేపడుతున్న సంబంధిత శాఖ అధికారులు పత్తా లేరు. అధికారుల నిర్లక్ష్యం గుత్తేదారులకు వరంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. సమ్మక్క సారలమ్మ జాతరకు ఈ రోడ్లపై ఎట్లా పోయేది అని ప్రశ్నిస్తున్న ప్రజలకు జవాబు చెప్పేది ఎవరు..

2 లో..

# మేమింతే.. మా తీరింతే

**మంత్రి ఇలాఖాలో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..**

అంతర్రాష్ట్ర సరిహద్దులతో కూడిన వెంకటాపురం ప్రధాన రహదారిపై నుండి మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం మాట ఉట్టిదే అని ప్రయాణికులు అంటున్నారు.వెంకటాపురం ప్రధాన రహదారి మీదుగా నిత్యం అధిక లోడుతో వందలాది వాహనాలు వెళుతూ ఉంటాయి.గతంలో ఈ రోడ్డు వేసిన నెలకే గుంతలు పడి కుంటను



తలపించాయి. కాంట్రాక్టర్లతోఆర్.అండ్.బి అధికారులు కుమ్మక్కై నాసిరకం రోడ్లు వేసి ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు స్థానిక ప్రజల నుండి అనేక ఆరోపణలు ఉన్నాయి.వారి నిరక్ష ్యంతో ప్రజాధనాన్ని గుత్తేదారుల పాలు చేశారు.పలుమార్లు ఆర్ అండ్ బి అధికారులకి ఆదివాసి సంఘాలు మొర పెట్టుకున్నా ఆ శాఖ నుండిస్పందన లేదు.ఈ విషయం పై వివరణ కోసం ఏటూరునాగారం ఆర్ అండ్ బి అధికారి రామ్మూర్తికి



16వ పేజీలో...

# వామ్మో.... పెద్దపులి

జడల్ పేట శివారులో సంచారం

వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఆడెద్దుపై దాడి. ఎద్దు మృతి

బెంబేలెత్తుతున్న మండల ప్రజలు, రైతులు, కూలీలు

సురక్షితంగా ఉండాలని ఎస్పి సంకీర్త్ ఆదేశాల జారీ

**చిట్యాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

మండలంలోని జడల్ పేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పెద్దపులి శనివారం రాత్రి నుండి సంచరిస్తుంది. ఇందుకు నిదర్శనంగా గాంధీనగర్ గ్రామానికి చెందిన బోట్ల రాజపోశయ్య కు చెందిన కాడెద్దును పెద్దపులి దాడి చేసి చంపేసింది. దీంతో మండలంలోని చుట్టుపక్క గ్రామాలైన జడల్ పేట భీష్మ నగర్, రామచంద్రపురం, నైన్ పాక, అందుకు తండా, చైన్ పాక, కాల్వపల్లి గ్రామాల ప్రజలు ఆందోళనకు గురై బెంబేలెత్తుతున్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు, స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలో నీ జడల్ పేట

# నేటి నుండి అమల్లోకి యూరియా యాప్




16వ పేజీలో...

వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి

యాప్ ద్వారా రైతులకు అందుబాటులో యూరియా

అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు

పోలీస్‌శాఖ పనితీరుపై మీడియాతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



16వ పేజీలో...





## మేమింతే... మా తీరింతే..

ప్రభాతవార్త ప్రతినిధి చరవాణి ద్వారా రహదారి మరమ్మతుల సమాచారం కోసం సంప్రదించగా, మరమ్మతులకు సంబంధించిన సమాచారం తమ శాఖ కార్యాలయానికి వచ్చి తీసుకోవాలని, తాను ప్రస్తుతం ట్రాఫిక్ లో ఉన్నానని తెలిపారు.

**ఇట్లా అయితే మేడారం జాతరకు వచ్చేది ఎట్లా...?**

మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికిగడచిన నెల రోజుల నుండి భక్తులు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ క్రమంలో వందలాది వాహనాలు భద్రాచలం వయా వెంకటాపురం మీదుగా, మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి మీదుగా మేడారంకి వాహనాల రాకపోకలు అధికంగా ఉన్నాయి. గుంటల మయంగా మారిన రహదారిపై ప్రయాణం చేస్తూ మేడారం జాతరకు వచ్చేది ఎట్లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ చొరవతో రోడ్ల మరమ్మతులకి 70 లక్షల నిధులు మంజూరు**

గతుకులతో దుర్భరంగా ఉన్న వెంకటాపురం ప్రధాన రహదారి పై ఉన్న గుంటలను పూడ్చివేసే మరమ్మత్తు పనులకు సుమారు 40 లక్షల రూపాయల నిధులు జిల్లా కలెక్టర్ నిధులనుండి మంజూరు చేసినట్టు సమాచారం. మంగపేట మండలం బ్రాహ్మణపల్లి సరిహద్దు నుండి ఏటూరు నాగారం ఐటిడిఏ వరకు ఉన్న ప్రధాన రహదారి మరమ్మతులకు సుమారు 30 లక్షల రూపాయల నిధులు జిల్లా కలెక్టర్ నిధుల నుండి కేటాయించారు. ఈ పనికి ఇంకా టెండర్ నిర్వహణ పూర్తి కాలేదు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ప్రధాన రహదారుల మరమ్మతులకు సంవత్సరం వారి మెయింటెన్స్ క్రింద ములుగు జిల్లాకి రాష్ట్ర ప్రభుత్వం 60 లక్షల రూపాయల కేటాయించింది.

**ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటేనే భయమేస్తుంది.**
**వట్టం సుభద్ర, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షురాలు.**



అత్యవసర పరిస్థితులలో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే భయమేస్తోంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు నిర్మించిన పట్టుమని నెలరోజులు కూడా గడవకముందే ఎక్కడికక్కడ పెచ్చులు పెచ్చులుగా ఈ రోడ్డు లేచిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. చిన్నపిల్లలకి, గర్భిణీ స్త్రీలకి, వృద్ధులకి ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు అత్యవసర చికిత్స కోసం బయటకి వెళ్లాలంటే ఈ రోడ్డు ప్రత్యక్ష నరకంగా కనబడుతుంది.

**అధికారుల పర్యవేక్షణలో నిరక్ష్యం. పర్షిక సతీస్ ఏఎస్పీ జిల్లా అధ్యక్షులు.**



అర్!!బి కింది స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా దర్శనమిస్తుంది. రోడ్ల మరమ్మతులలో నాణ్యత లోపిస్తుంది. మరమ్మ తులు చేసిన వారం రోజుల్లో యదా స్థానంలో గుంతల మయంగా మారుతున్నా యి. పర్యవేక్షణ చేయాల్సిన కింది స్థాయి అధికారి నేను ఇంతే ..నా తీరు ఇంతే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా అధికారి రోడ్ల మరమత్తుల పనితీరు పై దృష్టి సారించాలని కోరుతున్నాం.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం


**అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి**



**ఖమ్మం డిసెంబర్ 28, ప్రభాత వార్త :**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు ఈనెల 20వ తేదీ నుండి పర్ణశాల దేవాలయంలో స్వామి వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు అధ్యయనోత్సవాల్లో 9వ రోజు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్యను పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం స్వామివారిని పల్లకిలో పెట్టి తిరువీధి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గంగారంలో కోటి 50 లక్షలు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త



సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో మండల కాంగ్రెస్ యువనేత గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధు బాబు) ఆధ్వర్యంలో కోటి రూపాయల సొంత నిధులతో ఆధునాతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవనానికి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఇదే పంచా యతీలో ప్రకాష్ నగర్ కాలనీలో 50 లక్షల రూపాయల అంచనాలతో సైడ్ డ్రైన్స్ నిర్మా ణాలు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి తో పాటు వార్డు సభ్యులను గెలిపిస్తే పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బ్రహ్మాండమైన మేనిఫెస్టోను మధు బాబు ప్రకటించి ఎన్నికల్లో ప్రచారం చేయడం జరిగింది. మధుబాబు మేని ఫెస్టోని ఆదరించి ప్రజ లు ఓట్లేసి సర్పంచి తో సహా వారి ప్యానల్ అభ్యర్థుల్ని గెలిపిం చినందుకు గాను ఇచ్చి న మాట ప్రకారం మధుబాబు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమా ర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుచే అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నా యన) ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజ లా రాణి, సర్పంచులు కాకర్ల రేవతి మందపాటి మోనిక రెడ్డి, ధారావత్ సునీత, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ వేణు, ఆ పార్టీ నాయకులు కోలగట్ల చెన్నా రావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదే వం ావు, కోటమర్తి రమేష్, కోటమర్తి జవహా ర్లాల్, కరాటే రమేష్, బండారు మారేశ్వ రరా వు, అధికారులు అనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
141ఏళ్ల సుదీర్ఘ చరిత్రకలిగిక పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణం అని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్స్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బైకని లింగం యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, డీసీసీ కమిటీ ఏర్పాటు



ప్రక్రియపై జిల్లాస్థాయి ముఖ్యనాయకులు, సీనియర్ కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, పేదల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 141ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణం అని తెలిపారు. పీసీసీ నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం, ఎలాంటి తారతమ్యాలు లేకుండా, పూర్తి పారదర్శకతతో, ప్రజాస్వామ్య పద్ధతిలో డీసీసీ కమిటీ ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి, రాబోయే రాజకీయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నూతన సర్పంచ్ కు డా.రాజయ్య శుభాకాంక్షలు

రఘునాథపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :



గ్రామ నూతన సర్పంచ్‌గా స్వాతంత్ర అభ్యర్థిగా గెలిపొందిన బొల్లం ఉమారాణి రాజీవ్‌లకు మాజీ జడ్పీటీసీలు బొల్లం పద్మ, అజయ్‌లకు మాజీ ఎమ్మెల్యే డా.టి.రాజయ్య వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మరపాక రవి, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, జిల్లా నాయకులు ఆకుల కుమార్, నియోజక కో ఆర్డినేటర్ మహేందర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, వెల్లి ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజ్, బండి కుమార్, నిడిగొండ గ్రామశాఖ అధ్యక్షులు బాబురావు, దుబ్బాక నర్సిములు, కాదునూరి శేషి పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం నిర్వీర్యంచేస్తున్న కేంద్ర ప్రభుత్వం



రఘునాథపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :
మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని జనగామ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ చిత్రపటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పాషా, పేర్నె రవి కురుమ, నీలం యువరాజ్, బిర్రు నరసింహులు, మోతిలాల్, రచ్చ సోమనాదం, మినుముల వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, యాదరాములు, మల్లేష్ నాయక్, గంధ్ర కృష్ణ,గంగిడి లక్ష్మ రెడ్డి, మహేందర్, బొట్ల రాజు, కడారి కుమార్, జక్కుల కుమార్, విశాల్ ,కడారి శీను, ఐల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



తరిగొప్పుల, డిసెంబరు 28 ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలను మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు పండుగ కనకయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వంద రోజుల గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగింపు పై పార్టీ శ్రేణులతో గాంధీ చిత్ర పటాలను ప్రదర్శిస్తూ నల్ల బ్యాడ్జిల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బి జె పి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయాస పడుతుందని, మహాత్మా ఉపాధి హామీ పథక అమలు బాధ్యతల నుండి తప్పుకోవాలనుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచ్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఫిరోజ్



బచ్చన్నపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :
బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మండల కోఆర్డినేటర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎండి ఫిరోజ్ సర్పంచ్ ఎన్నికలలో పోచ్చన్నపేట గ్రామంలో సర్పంచిగా గెలుపొంది విజయం సాధించడంతో వారిపై నమ్మకంతో బచ్చన్నపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సర్పంచ్ ఎండి ఫిరోజ్ ను బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో ఇదే బీఆర్ఎస్ పార్టీ జోష్ ను కొనసాగిస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధారెడ్డి, ఇర్రి రమణారెడ్డి, బొడిగం చంద్రారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ముసిని రాజు, కోనేటి స్వామి, పరిదే మల్లేష్, లక్ష్మణ్ గౌడ్, అజీమ్, జూకంటి కిష్టయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



నర్మెట, డిసెంబరు 28 ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నర్మెట మండల శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జండా ఆవిష్కరణలు చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు గ్రామ శాఖల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, గోపనగాని శ్రీధర్, సర్పంచ్ వలబోజు శ్రీనివాస్, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, పులి రేణుక, బండి అశోక్, కన్నెబోయిన రామకృష్ణ, చెవుల రాజు, బుస అంజయ్య, కళ్యాణం మురళి, కోలే పాక స్వామి, తీగుళ్ల భూపతి, అంజయ్య ఏసర్ల, అంజయ్య, గొట్టే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మునగాల, డిసెంబరు 28, ప్రభాతవార్త
:కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పతాకావిష్కరణ గావించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



బచ్చన్నపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :
నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ జిల్లా అధ్యక్షులు లకావత్ ధన్వంతి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలకేంద్రంలో మండల ఇంచార్జి బండకింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఇజ్జగిరి రాములు, జెరిపోతుల రాజు నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య సిద్దుల గుట్ట చైర్మెన్ మల్లా రెడ్డి, డైరక్టర్లు, మండల మహిళా అధ్యక్షులు అంరోజ్ భాగ్య లక్ష్మీ, వార్డు సభ్యులు మాజీ మార్కెట్ చైర్మెన్ రవీందర్ రెడ్డీ, ఈదులకంటి ప్రతాప్ రెడ్డీ, గుర్రం బాలరాజు రమేష్ మల్లేశం, ఆగయ్య, యూసుఫ్, యాదిరెడ్డి, బుచ్చి రాజు, శ్రీనివాస్, ఉస్మాన్ గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రాములు



బచ్చన్నపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :
జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఇజ్జగిరి రాములు నియామకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులఫోరం అధ్యక్షుడిగా ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ సర్పంచులను, ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో అభివృద్ధి జరిగే ప్రభుత్వ పథకాలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

తరిగొప్పుల, డిసెంబరు 28 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యుడు బండ రాజు తల్లి బండ లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సుకొని ఫౌండేషన్ తరపున ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, సుఖదుఃఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండడమే స్నేహం కోసం ఫౌండేషన్ అసలైన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకం రాజు, భూక్య శ్రీను, రాచకొండ రామకృష్ణ, ఎర్రవెల్లి ప్రభాకర్, జాటోత్ రాజు, ఎదునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ముక్కోటి ఏకాదశి వేడుకలకు ముస్తాబవుతున్న కాళేశ్వర ఆలయం

మహదేవపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో రేపు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5గంటలకు ఉత్తర ద్వారా దరకశన ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరూ సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థాన ఈఓ మహేష్ కోరారు.

## జిల్లా వాసికి మిథిలా గ్లోబల్ అవార్డ్

భూపాలపల్లి టౌన్ , డిసెంబర్ 28, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రానికి చెందిన రామగిరి అరవింద్ సాయి మిథిలా గ్లోబల్ అవార్డ్ ఎంపికయ్యారు. శనివారం బీహార్ రాష్ట్రం మధుబని లో జరిగిన కార్యక్రమంలోపద్మశ్రీ అవార్డు గ్రహీత శివన్ పాశ్వాన్ చేతుల మీదుగా రామగిరి అరవింద్ సాయి మిథిలా గ్లోబల్ అవార్డ్ ను అందుకున్నారు.అరవింద్ సాయి రంగారెడ్డి జిల్లా ఘాట్‌కేసర్ లోని శ్రీ నిధి ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఎన్.ఎస్.ఎస్ లో విశిష్ట సేవలు అందించినందుకు గాను రాష్ట్రం నుండి ఏకైక వ్యక్తిగా అరవింద్ సాయి మిథిలా గ్లోబల్ అవార్డ్ కు ఎంపిక కావడం విశేషం.రామగిరి అరవింద్ సాయికి మిథిలా గ్లోబల్ అవార్డ్ రావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు జిల్లా లోని స్వర్ణకారులు, యువజన సంఘాలు పలువురు అభినందనలు తెలియజేశారు.

## స్వయంగా పైప్ లైన్ లీకేజీలను చేసిన సర్పంచ్

మొగుళ్లపల్లి, డిసెంబర్28, ప్రభాత వార్త:



మండలం లోని పోతుగల్లు గ్రామంలో ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన ఎలిగేటి తిరుపతి,ప్రజల రుణం తీర్చుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నాడు. తనను నమ్మిన ప్రజలకు మంచినీటికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే సదుద్దేశంతో గ్రామ సర్పంచ్ గా కాకుండా,ఒక సేవకుడిగా రంగంలోకి దిగి,గ్రామ ప్రజలంతా మంచినీటికి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో,తానే స్వయంగా రంగంలోకి దిగి,పైప్ లైన్ లీకేజీలను పూడ్చిన ఎలిగేటి తిరుపతిని మండలంలోని గ్రామ ప్రజలు మన్ననలు పొందరు.

# గాంధీ పేరు మార్చి గాడ్సేలు కావద్దు

**చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల ధర్నా, రాస్తారోకో**

చిట్యాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చు బిజెపి ప్రభుత్వం గాడ్సే లాగా కావద్దని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈమెకు కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతూ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు మండల కేంద్రంలో ఆదివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, రాష్ట్ర నాయకుడు దొబ్బెట రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ లు హాజరై మాట్లాడారు . భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది గాంధీ కుటుంబం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు



బాసిన గొప్ప నేత స్వర్గీయ గాంధీజీ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఆ పథకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహనీయుడికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహా నేత గాంధీజీ పేరు తొలగించడం ఏంటని ప్రశ్నించారు. మతం మీద ఉన్న ప్రేమ, మహానేతలపై కేంద్ర ప్రభుత్వానికి లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. తొలగించిన గాంధీజీ పేరును చేర్చే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, కొక్కుల సదానందం, చిలుముల రాజమోళి, మార్కండేయ, ఆకుల రవి, ఆదిరెడ్డి, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, లక్ష్మణ్ గౌడ్, గుర్రపు తిరుపతి, నరసయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, సిరిపల్లి జంపయ్య నక్క భాస్కర్ కొడారీ అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీఖి పేరు మార్చడం సరికాదు

మొగుళ్లపల్లి, డిసెంబర్ 28, ప్రభాత వార్త:

ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని, మహాత్మా గాంధీ పేరు తొలగించి ఉపాధి చట్టం ఉసురు తీయొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. ఉపాధి హామీఖి పేరు మార్పు కు నిరసనగా మండలకేంద్రంలో. మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుతోట కుమారస్వామి మాట్లాడుతూ గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ చాట్ల విజయ



రవీందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, దండ వెంకటే శ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీల రాజు కురుమ,రంగాపురం సర్పంచ్ రేసు మమత సంజీవ్,తిప్పారపు తిరుపతి,ఎర్రబెల్లి కోటేశ్వర్ రావు, మంగళపల్లి శ్రీనివాస్,చిలువేరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల బాంధవుడికి అపూర్వ గౌరవం

**-మేదరి సంఘం నేతృత్వంలో ఉపసర్పంచ్ పాడి రమేష్‌కు ఘన సన్మానం**

**-పరిషత్ ఎన్నికల్లో మేదరి కులస్థులు ముందుండాలి..**

**-రాజకీయాల్లో ముందడుగు వేస్తున్న మేదరులకు కృతజ్ఞతలు**

**-మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్**

కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కల బాంధవుడికి అపూర్వ గౌరవం దక్కింది. కాటారం మండల మేదరి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన



కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా పాడి రమేష్ ఎన్నికయ్యారు. కాగా ఆదివారం కాటారం మండల మేదరి సంఘం తరపున రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాడి రమేష్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గైని రమేష్ మాట్లాడుతూ..ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన, ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో మేదరి కులస్థులు బరిలో నిలిచి విజయదుందిబి మోగించి మేదరి కులస్థుల ఖ్యాతిని ముందుం చాలని అన్నారు. రాజకీయ రంగంలో ఇప్పుడిప్పుడే అడుగుపెడుతూ ముందుకు సాగుతున్న తరుణంలో స్థానికంగా ఉంటున్న మేదరి కులస్థులు ఐక్యంగా ఉంటూ వారికి మద్దతు పలుకాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపాల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాడి రమేష్, కాటారం మండల అధ్యక్షులు పాడి రాజయ్య, కాటారం మండల ప్రధాన కార్యదర్శి మదిరె రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి చిలువేరు రాజస్వామి, పాడి రాజేందర్, దీకొండ నరేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం



నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానమని డఫోడీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ నరేందర్ అన్నారు. ఆదివారం శకుంతల నాయక్ జ్ఞాపకార్థం 300 మందికి పైగా రక్తదానం చేశారు.ఈ శిబిరాన్ని వరంగల్ జిల్లా బిజెపి సెక్రటరీ గోగుల ప్రతాపరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విద్యుత్ పొందాలి



దుగ్గొండి,డిసెంబర్ 28,ప్రభాతవార్త

రైతులు ఈ వ్యవసాయ సీజన్‌ల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా పొంది పంటలను పండించు కోవాలని స్థానిక సర్పంచ్ సుకినె నాగరాజు అన్నారు.మండలంలోని శివాజీనగర్ గ్రామంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ట్రాన్స్‌పార్మర్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే అధికారులతో మాట్లాడి మంజూరు చేయించారన్నారు.రైతులు విద్యుత్‌లో ఇబ్బందులు పడకుండా ఉండాలన్నారు.నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పంటలు పండించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిక్కాజిపల్లి సర్పంచ్ బండారి రమేష్,ఉప సర్పంచ్ రామారావు, గ్రామపార్టీ అధ్యక్షులు సుకినె శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బుసారి హరిష్, వార్డుమెంబర్ వాణిరాజేశ్వర్‌రావు రజిత, రవి రామారావు, రాజు,తిరుమలరావు, శీను,రాజేశ్వరరావు, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ పాషా,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో బట్టల షాపు దగ్ధం

చెన్నారావుపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త



విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో బట్టల షాపు దగ్ధమైన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బూర్ణం స్వర్ణలత తన ఇంటి వద్ద టైలరింగ్‌తో పాటు బట్టల షాపు తడుపుకుంటూ జీవనం సాగిస్తుందని అన్నారు.మధ్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగిందన్నారు.ఈ ప్రమాదంలో షాపులో ఉన్న బట్టలకు మంటలు అంటుకున్నాయన్నారు. వెంటనే గమనించి ఆర్పి లోపే షాపు పూర్తిగా కాలిపోయింది అన్నారు. సంక్రాంతి పర్వదినం సమీపిస్తున్నందున రెండు రోజుల క్రితమే కొత్తగా బట్టలు తీసుకువచ్చారన్నారు.ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల పైగా నష్టం వాటిలిందన్నారు. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ చేయూత



చెన్నారావుపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబానికి గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి చేయూత అందించారు. గ్రామానికి చెందిన రోడ్డ అయిలయ్య ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జీ జున్నుతుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఉప్పుల రాధిక రాజు మూడు రమేష్,ములక సాంబయ్య, ఉప్పునూతుల రాజు,రోడ కుమారస్వామి, ముక్తీశ్వర్,యాకయ్య, రాఖీ,రాజాలు రోడ్డ అశోక్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



చెన్నారావుపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో అకాల మరణం చెందిన పల్నాటి సబిత పేద కుటుంబాన్ని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు అన్నారు. గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈమెకు భర్త ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కాగా ఎన్‌హెచ్‌ఆర్ సి మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించే 50 కిలోల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న బాధిత కుటుంబాన్ని పలువురు అండగా నిలవాలన్నారు అలాగే ప్రభుత్వం తమ వంతు సహకారం అందివాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, ఉపాధ్యక్షురాలు అలవాల కళ్యాణి,ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, చిరంజీవి,మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, పల్లాటి రమేష్,పల్లాటి జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి,డిసెంబర్ 28,ప్రభాతవార్త

మల్లంపల్లి బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నాగవెల్లి వాసుదేవరెడ్డిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా బూర రాజుగౌడ్,ఉపాధ్యక్షులు పుట్టపాక తిరుపతి, వెంది కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి వెంది కొమురయ్య, ప్రచార కార్యదర్శి మార్త కిరణ్‌గౌడ్, అధికారి ప్రతినిధిగా నాగవెల్లి వీరారెడ్డి, కోశాధికారి నాగవల్ల నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంది సూరయ్య, కొండపాక కుమారస్వామి, దోనికల సదానందం, గాయం నరసింహరెడ్డి, కాలం వెంకటరెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరి లలితరమణారెడ్డి,సర్పంచ్‌లు అంకేశి కమాలాకర్, ఆరేల్లి లలితవీరేశం, కట్కూరి కోమలవీరారెడ్డి,ఉప సర్పంచ్‌లు సుధాకర్ రెడ్డి,కొనుకటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన్న సంవత్సర వేడుకల లో హద్దు మీరితే చర్యలు తప్పవు

మునగాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త :

నూతన సంవత్సర వేడుకల్లో హద్దులు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## అక్కల్‌చెడలో పశువుల చికిత్స స్టాండు ఏర్పాటు



చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఆదివారం పశువుల చికిత్స నూతన స్టాండ్ ను గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడే కంటే రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసినందున సంతోష వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత రైతులు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే పశు వైద్య సిబ్బంది సైతం సకాలంలో స్పందించి పశువులకు, గొర్రెలకు, మేకలకు చికిత్స చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచెరు రాజేందర్, తూటి రమేష్, లావుడియ వెంకన్న, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ వీరు, భాగవత్ సురేష్, స్వామి, శివ, గోపాలమిత్ర ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక హమాలీ కార్మికులను కొనసాగించాలి

### ఖ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మునీశ్వర్



చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార

గోదాములలో ఇతర రాష్ట్రాల వారు కాకుండా స్థానిక హమాలీ కార్మికులను పనిలో కొనసాగించాలని జిల్లా అధ్యక్షులు బొంపల్లి మునీశ్వర్ అన్నారు. చెన్నారావుపేట గ్రామ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన బియ్యం గోదామును ఆదివారం సందర్శించారు. అనంతరం స్థానిక హమాలీ కార్మికుల సమక్షంలో ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు గోదాములలో ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం వారినే పనిలో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎదురబోయిన సాంబయ్య, అరిగల రాజు, పిట్టల సుధాకర్, లక్క కుమారస్వామి, మార్గం రాజ్ కుమార్, జయపాల్, కార్తీక్, కుమారస్వామి, చిరాబోయిన పాణి, మల్లయ్య పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మొగుళ్లపల్లి, డిసెంబర్ 28, ప్రభాత వార్త :

దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని మండల ప్రధాన కార్యదర్శి నడి గోటిరాము అన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 141 ఆవిర్భావ దినోత్సవ జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక మంది త్యాగ ధనులను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన ఘనత సోనియా గాంధీ అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో దేశం లోని నెంబర్ గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్ల ప్రభుత్వ ప్రజ రంజక పాలన సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని,కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి ,నూతన సర్పంచులు ఉప సర్పంచులు,మహిళా నాయకులు,పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చామా

చండూరు రూరల్,28డిసెంబర్,ప్రభాతవార్త:

తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ ఇటీవల మరణించారు. అతని కుటుంబ సభ్యులను ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి సర్పంచ్ బోయపల్లి రాజు,బోయపల్లి రమేష్‌లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి,తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్త బోయపల్లి రాములు,బంగారిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్,సుంకరి శివనారి,బోయపల్లి సైదులు,సాపిడి శ్రీను.తదితరులు ఉన్నారు.

# థ్రిప్స్ క్లియర్‌తో మిరపలో తామర పురుగు అంతం

.తామర పురుగులు నివారణకు థ్రిప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు.
.సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్.
.మిరపలు తామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ మంచి ఎంపిక
.గడ్డం నరేందర్, రైతు సింగారం.







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** నల్లతామర నివారణకు సేంద్రీయ మందు థ్రిప్స్ క్లియర్. భూసారం పెంచేందుకు, నేల తల్లిని కాపాడు కునేందుకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక ధరలు ఉండడంతో రైతులు మంచి లాభాలు పొంద వచ్చు. ముఖ్యంగా మిర్చి,పత్తి పంట సాగులో ప్రధాన శత్రువుగా మారిన నల్ల తామర పురుగు నివారణకు సేంద్రియ మందు థ్రిప్స్ క్లియర్ పిచికారితో అడ్డుకట్ట వేయవచ్చని థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు కనుగొన్న జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డా.పాపతోటి నరేంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం కన్నాయిగూడెం మండలంలోని సింగారం, ముప్పనపల్లి, కన్నాయి గూడెం గ్రామాల లోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు, ఎర్రతామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకున్నారు. థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కి రైతులు తెలిపారు. మిరప పంటలో నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు ఈ మందు మెరుగ్గా పనిచేస్తుందని రైతులు తెలిపారు.

### థ్రిప్స్ క్లియర్ ఆర్గానిక్ మందు పిచికారితో తామర పురుగులు అంతం.

మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కనుగొన్న థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు పిచికారితో తామర పురుగులు నివారించ బడుతు న్నాయని, దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరుప తోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదలతో మంచిగా ఉందని సింగారం గ్రామానికి చెందిన రైతులు గడ్డం నరేందర్, పళ్ళ నరేష్, అచ్చ అంజ య్య సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు.

### తామర పురుగులు నివారణకు థ్రిప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు.

**సైంటిస్ట్ గాజుల ప్రభాకర్,**

**సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్.**

మనదేశంలో మిర్చి, పత్తి, మామిడి, ద్రాక్ష, కూరగాయ పంటకు నల్ల తామర అపార నష్టాన్ని కలిగిస్తోంది.పంటలు పూత దశలో ఉన్నప్పుడు ఇది వ్యాపిస్తోంది.పూత రాలిపోతూ మొక్క నల్లగా మారుతుంది.ఈ ప్రభావం కాత పైన పడుతోంది. చాలాసార్లు పంటలో 50 శాతం పైగా నష్టపోవాల్సి వస్తోంది.దీని నివారణకు సరైన మందు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అగ్రహ బ్లో జీపీ అవెన్స్ అనే అంకుర సంస్థ వారు థ్రిప్ క్లియర్ రూపొందించాము.ఇది తొలి సేంద్రియ నల్లతామర నాశిని.లీటరు నీటికి ఐదు నుంచి ఆరు మిల్లీలీటర్ల థ్రిప్స్ క్లియర్ మందును కలిపి పిచికారి చేస్తే నల్ల తామర పురుగును,ఎర్ర తామర పురుగును నివారించవచ్చు. దీనితో పంట చేను కూడా మంచి ఎదుగుదలతో ఉంటుంది. మిర్చి పంటల క్షేత్రాలను సంద ర్శించిన కార్యక్రమంలో జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, థ్రిప్స్ క్లియర్ రూపకర్తలు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్.పాపతోటి నరేంద్ర కుమార్, రైతులు గడ్డం నరేందర్,సంతోష్,పళ్ళ నరేష్,అచ్చ అంజ య్యథ్రిప్స్ క్లియర్ డీలర్ బత్తుల ప్రణీత్ ,జమ్ముల బాలక్రిష్ణా రెడ్డి, ఉన్నారు.థ్రిప్స్ క్లియర్ కి సంబంధించి 9550848420, 8179291353 నంబర్ తో చరవాణి ద్వారా ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు అని తెలిపారు.

# ములుగు వార్త

## మా ఇల్లు అనాధ ఆశ్రమంలో మంత్రి సీతక్క.

జాఫర్‌గడ్ లోని"గాదే ఇన్నయ్య" ఆశ్రమ సందర్శన.
గాదే ఇన్నయ్య సతీమణి,తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జనగామ జిల్లా జాఫర్‌గడ్‌లో ఉన్న "మా ఇల్లు" అనాధాశ్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలో నివసిస్తున్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు, చదువు, వసతుల గురించి తెలుసుకున్నారు.అనాధాశ్రమాన్ని నిర్వహిస్తున్న గాదె ఇన్నయ్య ను ఇటీవల యన్ఐఏ అరెస్ట్ చేయడంతో ఆయన సతీమణిని మంత్రి సీతక్క ఓదార్చి ధైర్యం చెప్పారు. లిఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటూ కూడా అనాధాశ్రమాన్ని కొనసాగిస్తున్న వారి సేవలను మంత్రి ప్రశంసించారు.గాదె ఇన్నయ్యను మిస్ అవుతున్నామని పిల్లలు కన్నీళ్లు పెట్టగా, మంత్రి సీతక్క వారికి ధైర్యం చెప్పుతూ ధైర్యంగా ఉండాలి, క్రమశిక్షణగా మెలగాలి అని సూచించారు. మీరు ఎప్పటికీ నిరాశ చెందవద్దని, అందుకే తాను అడపాదడపా ఈ ఆశ్రమాన్ని సందర్శిస్తున్నానని తెలిపారు.చిన్నారులు బాగా చదువుకోవాలని, వారి చదువు, బసకు అవసరమైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సీతక్కతో చిన్నారులు ఫోటోలు దిగారు. అనంతరం సాగరం గ్రామంలోని గాదె ఇన్నయ్య నివాసానికి చేరుకుని, అనారోగ్యంతో మంచానికే పరిమితం అయిన ఆయన తల్లిదండ్రులను మంత్రి సీతక్క పరామర్శించారు.తమ కుమారుడిని విడుదల చేయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు

వెంకటాపురం ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ చిడెం మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం ,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. 141 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత కోసం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని పార్టీ నాయకులు తెలిపారు. భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన పార్టీగా కాంగ్రెస్ చారిత్రక బాధ్యతను పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. త్యాగాల పునాదులపై కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రతని నిలబెట్టిందన్నారు. భారతదేశ చరిత్రను కాషాయ పార్టీ చెదపురుగులు తోలుస్తున్నాయి అన్నారు దేశ సహజ సంపదను తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలో భాగంగా సమరయోధుల త్యాగాలను వక్రీకరిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ,మండల యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి, సర్పంచి లు తాటి సరస్వతి,కన్నయ్య,వార్డ్ మెంబెర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన మేడారం

మేడారం ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు.
కట్టుదిట్టమైన భద్రతతో భక్తులకు సాఫీ దర్శనం.
200 మంది సిబ్బందితో బందోబస్త్.
ఒక వైపు ఆలయ నిర్మాణ పనులు..
మరో వైపు భక్తుల దర్శనం.
పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల చొరవ.






**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయానికి జాతరకు నెలరోజుల ముందే భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, అదనపు ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, అదనపు ఎస్ పీ సదానందం, ఏఎస్పీ మనన్‌బట్, డీఎస్పీ ములుగు, జిల్లాలోని అన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు బందోబస్తులో పాల్గొన్నారు.ప్రస్తుతం ఆలయ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నప్పటికీ, ముందస్తు ప్రణాళికతో పోలీసులు సమర్థవంతంగా జనసందోహాన్ని నియంత్రించారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక ద్వారా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎస్పి చర్యలు తీసుకున్నారు. భక్తులకు సాఫీగా,శాంతియుతంగా దర్శనం కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించారు.

# మండలంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ పరిధిలో ఇందిరమ్మ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటకృష్ణ మాట్లాడుతూ, బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ)రద్దు చేస్తూ పేరు మార్చి (వి బి జి ఆర్ ఏ ఎం జి ) అనే పేరుతో నామకరణం చేసి కొత్త బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటులో ఆమోదించడంపై వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా 141 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్ర గల పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల కోసం పాటుపడేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తయి 141వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్రం రావడం కొరకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సముద్రంలాంటిదని ప్రతి కార్యకర్తకు స్వేచ్ఛ, స్వాతంత్రం కలిగిన జాతీయ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరును రాజకీయ స్వార్థం కోసం మార్చడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంపై వ్యతిరేకిస్తూ ఈరోజు వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే అధికార బీజేపీ పార్టీ అహంకారంతో ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సూచించారు. ప్రజల హక్కులు సంక్షేమ పథకాలను కాపాడేందుకు ప్రజలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, సర్పంచులు లావుడియా జోగా నాయక్, భూక్య సుమలత, ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## నగదు రహిత లావాదేవీల పై, మహిళా సంఘాల కు అవగాహన

గోవిందరావుపేట ప్రభాతవార్త



స్వర్ణాంజలి, శ్యావ్యాంజలి, వెన్నెల గ్రామైక్య సంఘాల మహిళా సభ్యులకు ఆదివారం పసర గ్రామంలో నగదు రహిత లావాదేవీల పై సేర్ఫ్ సిఆర్పిలు అవగాహన కల్పించారు. ఆధార్ నెంబర్కు బ్యాంక్ ఖాతాను లింకు చేసుకోవాలని ప్రతినెల నగదు కాకుండా ఏటీఎం ద్వారా కానీ ఫోన్ పే ద్వారా కానీ చెల్లించాల్సిన కిస్తీలను చెల్లించే విధంగా అవగాహన కల్పించారు. ఈ విధానంపై స్వర్ణాంజలి శ్రావ్య అంజలి వెన్నెల గ్రామైక్య సంఘాల మహిళ సభ్యులకు వచ్చిన సి ఆర్ పి లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన తొలి మహిళా ప్రజా ప్రతినిధులు సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, వార్డు సభ్యులు పోలిక శాంత లాకావత్ వనజ భూక్య యాకోబు ఏ కుల లక్ష్మి లను మహిళ సంఘాల సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు యాసపూలమ్మ, సిసి సుభాషిని, వివో ఏ లు పి యమునా ఎస్. విజయ, ఎస్. సరోజన, మూడు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అంకన్న గూడెం గ్రామంలో విషాదం

**వెంకటాపురం,ప్రభాతవార్త** వెంకటాపురం మండలంలో చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన విషాదాన్ని మిగిల్చింది. ఈ విషాద సంఘటన పై స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలోని అంకన్న గూడెం గ్రామానికి చెందిన మృతుడైన బొగ్గుల నవీన్ తండ్రి గణపతి వయస్సు 33 సం,,కులం ఎస్టీ కోయ వృత్తి కూలి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతను కొంత కాలంగా పిడుసు



వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. నిన్నటి రోజు 27/12/2025న మధ్యాహ్నం తన గ్రామస్థులతో గోదావరిలో కోరేగడ్డ సమీపంలో వున్న నీతిమడుగులో చేపలు పట్టడానికి వెళ్లినట్లు తెలిపారు.చేపలు పట్టడానికి నీతిమడుగులోకి మధ్యాహ్నం సమయంలో నీటి మడుగులో దిగగానే పిడుసు రావడంతో మోకాళ్ళ మంచి నీటిలో పడిపోయి చనిపోయినట్లు మృతుని భార్య బొగ్గుల మోనిక పిర్యాదు చేసినట్లు తెలిపారు.పిర్యాదు అందుకున్న పోలీస్ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ట్రాఫిక్ రద్దీని నియంత్రించిన పసర రెండవ ఎస్ ఐ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**సెలవు దినం కావడం మేడారానికి భక్తుల తాకిడి పెరగడం ఆదివారం తెల్లవారుజాము నుండి విపరీతంగా వాహనాలు రావడంతో పసర చౌరస్తాలో వాహనాలు వరుసలో నిలిచిపోవలసిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయం నుండి సాయంత్రం 10 గంటల



వరకు పసర పోలీస్ స్టేషన్ పోలీసులు విధి నిర్వహణలో చెమటోడ్చి ట్రాఫిక్ ఎక్కడ జామ్ కాకుండా చూశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఎర్రయ్య మాట్లాడుతూ, ఆదివారం బుధ గురు శని వారాలలో వాహనాలు విపరీతంగా వస్తున్నాయని వాహనాల రద్దీని నియంత్రించే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. తెల్లవారుజాము నుండి పోలీసులు పసర చౌరస్తాలో ఉండి వాహనాలు ఆగకుండా చర్యలు చేపడుతున్నారని అన్నారు. మేడారం జాతర వెళ్లిన సుమారు 20 రోజుల వరకు కూడా ట్రాఫిక్ ఉంటుందని అన్నారు. వాహనాల రద్దీ పెరిగిన సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వాహనాల వరుస ఆగకుండా వేరువేరు మార్గాల ద్వారా మళ్లిస్తూ సమస్య తలెత్తకుండా చూస్తున్నామని అన్నారు. స్థానికులు వ్యాపార సంస్థలు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సహకరించాలని, పరిస్థితులను అర్థం చేసుకొని పోలీసులతో సమన్వయంతో ఉండాలని సూచించారు.

## జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 28:



మండల కేంద్రం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సారయ్య, మండల అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 5 డీఏలు, హెల్త్ కార్డులు, రెండేళ్ల శిళిదిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సుందర్ రావు, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 28:** కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం కొత్త భారత దేశ ఆవిష్కరణకు నాంది.పరాయి పాలన సంకెళ్ళ నుండి విముక్తి చేసిన పార్టీ దేశ ప్రజలకోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు చైర్మన్లు, డైరెక్టర్లు,అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ నిరసన

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయడాన్ని మండల కాంగ్రెస్ నాయకులు రోడ్డు పై నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు మాట్లాడారు .భారత రాజ్యాంగం ద్వారా ఇచ్చిన పని హక్కు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అన్నారు. ఎం ఎన్ ఆర్ ఈజీ ఏ నుంచి గాంధీజీ పేరును తొలగించడంతోపాటు కార్మికుల హక్కులను మార్చడానికి జరిగే కుట్రను వ్యతిరేకించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశ ప్రజల హక్కులను కాలరాసే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం శివ,సాయి, సర్పంచులు తాటి సరస్వతి,కన్నయ్య ,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**వెంకటాపురం ప్రభాతవార్త** వెంకటాపురం మండలం మార్కెట్ యార్డ్ సమీపంలో ఆటో కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు మాట్లాడారు. ఆటో కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసారు. ప్రభుత్వ పథకాలు ఆటో కార్మికులకు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిఐటియు మండల కార్యదర్శి ఆధ్వర్యం లో నూతన కార్యవర్గం వెంకటాపురం మండల ఆటో యూనియన్ అధ్యక్షులుగా బట్ట సుధాకర్ ,ఉపాధ్యక్షులుగా బద్ది అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎగ్గిడి సమ్మయ్య, కోశాధికారిగా చింతా హరికృష్ణ ,సభ్యులుగా కళ్ళ మల్ల విజయ్ తదితరులను ఎన్నుకున్నారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**డిసెంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు లు ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏం.ఎల్.ఏ కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ.. ఒక సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ. డిసెంబర్ 28, 1885వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత జాతీయ కాంగ్రెస్. 1885 డిసెంబర్ 28 న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీష్ అధికారి ఏ.ఓ హ్యూమ్ స్థాపించారు. దేశ వ్యాప్తంగా ఎంతోమంది గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. బడుగు బలహీన వర్గాల



అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను ఈ దేశ ప్రజలు ఎప్పుడు మరువరు అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ కాంగ్రెస్ పార్టీ. నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశ ప్రజలు ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 198889 పదో తరగతి చదివిన పూర్వ వి ద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు.ఈ సందర్భంగా అ ప్పటి ఉపాధ్యాయులను జనా ర్ధన్,పరిపూర్ణ, కిషన్ రావు,దశ రథ,ఆనంద్ బాబు, వెంకట మ ల్లులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.36 సంవ త్సరాల ముందు వారి పాఠశా ల జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నా రు.పూర్వ విద్యార్థులు మాట్లా డుతూ ఇన్నేళ్ల తరువాత చిన్న నాటి స్నేహితులను కలుసుకో వడం ఎంతో సంతోషంగా ఉందన్నా రు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడ్డం రఘు వంశీ,మాజీ సర్పంచ్ ఆడెపు దయా




కర్,ఒంటిమామిడిపల్లి ఉప స ర్పంచ్ మజ్జిగ జైపాల్,మాజీ ఉ ప సర్పంచ్ అడ్డగుడి సతీష్,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,పూర్వ విద్యార్థులు చెరుకు కృష్ణ ప్రసాద్,సంపత్ రెడ్డి,సురేందర్, గోపాల్, మెరు గు రవి,విజయ లక్ష్మి ్మ తదితరు లున్నారు.

## ఎటిఎం అంతరాష్ట్ర ముఠా అరెస్ట్..

**హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 28.(ప్రభాత వార్త )**




ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠా కు చెందిన ఏడుగురు నేరస్థులను సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకొని , వీరి నుండి పోలీసులు 5లక్షల 10వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించే ఐరన్ ప్లెట్లను మరియు డూప్లికేట్ తాళం చెవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1.ఆరిఫ్ ఖాన్, వయస్సు23, ఖారెడా గ్రామము, 2. సర్ఫరాజ్ , వయస్సు 24, బీజ్వాడ నారోక గ్రామము, 3. యం.ఆష్ మహ్మద్, వయస్సు 29, 4. షాపుస్ ఖాన్, వయస్సు 33, మోరేడా గ్రామము, 5. షారూఖాన్, వయస్సు 33, మోరేడా గ్రామము, 6. అస్లాం ఖాన్,వయస్సు 33,మోరేడా గ్రామము, 7. యం.షారుఖాస్, వయస్సు 27, మహావర్డ్, గ్రామము, సమీర్ ఖాన్, ఖారెడా గ్రామము, పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు మాల్కిడా తాలుకా, అల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించడం జరిగింది. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో వీరి మధ్య పరిచయం వుండటంతో నిందితులందరు కలిసి మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. ఈ సంపాదన వీరి జల్సాలకు సరిపోకపోవడంతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్.బి.ఐ బ్యాంక్‌కు సంబంధించిన ఏటీయం కేంద్రాల్లో ఏర్పాటు చేసే మిషన్లకు సంబందించి పెర్తో కంపెనీ చెందిన ఏటీఎం మిషన్‌లో వున్న లోపాలను ఈ ముఠా సభ్యులు అధ్యానయం చేయడంతో పాటు, ఇలాంటి ఏటీఎం మిషన్ తెరుచేందుకు వీలుగా నకిలీ తాళం చెవులను తయారు చేసుకున్నారు దీనితో ఈ ముఠా ముందుగా పెర్తో కంపెనీ చెందిన ఏటీఎం మిషన్ వున్న కేంద్రాలకు వెళ్లి సదరు ఏటీఎం కేంద్రంలోకి చోరబడి నిందితులు తమ వుద్ద వున్న నకిలీ తాళంతో ఏటీయం మిషన్ ముందు భాగంలో తెరిచి డబ్బులు బయటకు వచ్చే మార్గంలో ఏవరు గుర్తుపట్టని విధంగా ఓ ఇనుప ప్లెటును గమ్ పెట్టి అమర్చేవారు. ఈ విధంగా అమర్చడం ద్వారా బ్యాంక్ ఖాతాదారులు డబ్బు ఏటీయంలో డ్రా చేసుకునే సమయంలో డబ్బు డ్రా అయ్యే మార్గంలో ముఠా ఏర్పాటు చేసిన ఇనుప ప్లెటు కారణంగా ఏటీయం మిషన్ రావల్సిన డబ్బు బయటకు రాకుండా మిషన్ లోపలే నిలిపోవడం జరుగుతుంది. ఏటీయం మిషన్ నుండి డబ్బు బయటికి రాకపోవడంతో బ్యాంక్ ఖాతాదారుడు మిషన్ సమస్యగా భావించి అక్కడి నుండి వెళ్ళిన అనంతరం. అదే ఏటీయం పరిసర ప్రాంతాల్లో గమనిస్తూ వుంటూ వున్న ముఠా సభ్యులు ఖాతాదారుడు ఏటీయం కేంద్రం నుండి వెళ్ళిపోగానే ఈ ముఠా ఏటీయంలోకి వెళ్ళి తమ వద్ది వున్న తాళంతో ఏటీయం తెరచి అందులో నిలిచిపోయిన డబ్బును ముఠా చోరీ చేసేది. ఆ తరువాత ఖాతాదారుడుకి ఏటీయం సెంటర్ నుండి నగదు డ్రా చేసినట్లుగా ఫోన్‌కు మేసెజ్ రావడం కూడా జరుగుతుంది. ఆ తరువాత ఖాతాదారులు బ్యాంకు కు పిర్యాదు లు చేయడం జరిగింది.

నిందితులు ఈ రోజు ఉదయం కాజీపేట చౌరస్తా ప్రాంతంలోని పెట్రో కంపనీ కి చెందిన ఏటీయం కేంద్రాల్లో తిరిగి చోరీ చేసేందుకు కార్లలో వచ్చి ఎవరు లేని సమయములో ఎటిఎం డోర్ ఓపెన్ చేసి దానికి స్టికర్ అతికించిన ఐరన్ ప్లేట్ ని బిగిస్తుండగా పోలీస్ వారు రాగ వారిని చూసి మేము పారిపోవుటకు ప్రయత్నం చేయగా పోలీసు వారు మమ్మల్ని వెంబడించి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. వీరిని విచారిస్తున్న క్రమములో తెలింద ఏమిటంటే, వీళ్ళ లాగే కొంత మంది రాజస్థాన్ కు చెందిన యువత ముఠాలుగా ఏర్పడి దేశం లోని వివిధ రాష్ట్రాలలో ఇలాంటి నేరాలు చేస్తున్నారు అని తెలిసింది, ఇలాంటి నేరాలు జరుగుతున్నట్టు ఇప్పటి వరకు ఎక్కడ కూడా నేరాలు నమోదు కాలేదు, ఇలా నేరాలు జరుగుతున్నట్టు బ్యాంకు ఉన్నతాధికారులను వరంగల్ పోలీసులు అప్రమత్తం చేయడం జరిగింది . ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాదికారులతో పాటు సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.






## కొత్తపల్లిలో వీధి కుక్కల స్వైర విహారం

**భీమదేవరపల్లి: డిసెంబర్ 28, (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేసాయి. రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న రిషి (12) అనే బాలుడి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాలుడి పై వీధి కుక్కలు దాడి చేయడాన్ని గమనించిన స్థానికులు వీధి కుక్కలను కర్రలతో తరిమి బాలుడిని రక్షి ంచారు. కుక్కల దాడిలో బాలుడి కాలికి తీవ్ర గాయాలు కాగా 108 లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గ్రామస్థులతో కలిసి గ్రామ సర్పంచ్ వీధి కుక్కలను గ్రామంలో నుండి కర్రలతో తరిమి కొట్టించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## నూతన సర్పంచిని సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



**ధర్మసాగర్ డిసెంబర్ 28 (ప్రభాతవార్త)**

:వేలేరు మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అభినందన సభ వేలేరు మండల పద్మశాలి సంఘం అధ్య క్షుడు కూరపాటి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.వేలేరు మండల కేంద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన బిల్లా యాదగిరినీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన హన్మకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ చంద మల్లయ్య విశిష్ట అతిధి పిఏపిఏ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి రాజేంద్రప్రసాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బింగి శ్రీనివాస్ నూతన సర్పంచిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కూరపాటి రమేష్ గ్రామ అధ్యక్షుడు కూరపాటి ప్రభాకర్ మండల మాజీ సర్పంచ్ బిల్లా వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రాజు పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు మార్కండేయ మంద రవి మహిళా కార్యదర్శి బిల్లా విజయ రిటైర్డ్ సిహెచ్ఓ డాక్టర్ గంజి మురళీధర్ తో పాటు గ్రామ పద్మశాలి సంఘ సభ్యులు పరపతి సంఘ సభ్యులు 200 మంది పాల్గొన్నారు శాయంపేట మండలం ధర్మసాగర్ మండలం పద్మశాలి ప్రతినిధులు కూడా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్రిశూల చౌరస్తాతో వీరభద్రునికి నూతన శోభ

**భీమదేవరపల్లి: డిసెంబర్ 28 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. దేవాలయ అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా త్రిశూల జంక్షన్ ఏర్పాటు చేశారు. దీనికి గాను సుమారుగా 25 లక్షల రూపాయలను మంత్రి తన సొంత నిధుల నుండి వెచ్చించారు. దేవాలయం కమాన్ ఎదుట చౌరస్తాలో త్రిశూలం, నాలుగు నందులతో ఏర్పాటు చేసిన జంక్షన్ తో వీరభద్రస్వామి దేవాలయం నూతన శోభను సంతరించుకుంది. సంక్రాంతి జాతరలో నూతన త్రిశూల చౌరస్తా భక్తులకు కనువిందు చేయనుంది.



# సామాజిక బాధ్యతల్లో ఆటో డ్రైవర్లు

**ఫ్లైవర్ పై ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**తూతూమంత్రంగా ప్రభుత్వ అధికారులు**

**తమ వంతు బాధ్యతగా గుంతలు పూడ్చిన రిక్షా కార్మికులు**

**అధికారులు సెలవులో రిక్షా కార్మికులు డ్యూటిలో**

**పలువురి ప్రశంసలు అందుకున్న ఆటో డ్రైవర్లు**

వరంగల్ సిటి డిసెంబర్28 ప్రభాతవార్త

రోజు వారి జీవన పోరాటంలో తలమునకలు అవుతున్న ఆటో రిక్షా కార్మికులు, కుటంబ బాధ్యతలే కాకుండా సామాజిక బాధ్యతలను కూడా మోస్తామని నిరుపించారు. కుటుంబ



బరువు, భాంద్యవ్యాలను ప్రతి దినం రోడ్డు పైన నెట్టుకొస్తున్న ఆటో కార్మికులు సామాజిక కార్యక్రమాల్లో కూడా ముందుంటున్నారు. అప్పుడప్పుడు ప్రయాణీకుల పైసలు, పర్సులు, బంగారం, విద్యార్థుల సర్టిఫికెట్లు లాంటి విలువైన వస్తువులు దొరికి నప్పుడు తమ భాద్యతగా నేరుగా పోలీసులకు, వ్యక్తులకు అందిస్తున్నారు. ప్రతి దినం బారం అవుతున్న ఈ జీవితాలే కాదు, సామాజిక బాధ్యతలు కూడా తెలుసని మారోమారు కొత్త కోణం లో నిరుపించ్చారు. వరంగల్ నగరంలో బట్టల బజార్ ఫ్లైవర్ బ్రిడ్జిపై ఉన్న రోడ్డు కొన్ని నెలలుగా గుంతల మయంగా తయారైంది. ప్రభుత్వ అధికారులు రోడ్డు పై ఎర్పాడిన గుంతలు పూడ్చిన తూతూమంత్రంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా గుంతల పూడ్చివేతలు ఉన్నాయి. అటు ప్రయాణీకులు ఇటు వాహనదారులు ప్రతి రోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఓ ఆటో గుంతలు ఏర్పడక ప్రమాదహానికి గురై ఆటో డ్రైవర్ ప్రాణాల మీది వచ్చింది. ఇంకానూ ద్విచక్ర వాహనాలు చాలా సార్లు ప్రమాధాలు చోటు చేసుకున్నాయి. ఆర్ అండ్ బి, కుడా, గ్రేటర్ అధికారులకు గుంతల రోడ్డుపై పట్టింపు లేక పోవడంతో గత్యాంతరం లేక ఆదివారం రోజున ఆటో రిక్షా కార్మికులు రోడ్డుపై గుంతలు పూడ్చే పనిలో మునిగి పోయారు. ప్రతిరోజు రోడ్డుపైనే ఆటో రిక్షా చక్రం నడుస్తూనే జీవిత చక్రం నడుస్తుందని తెలిసి కూడా రోడ్డు మరమ్మత్తుల కోసం నడుం బిగించారు. ఒక్క రోజు కుటుంబ పోషణను, బరువును పక్కనపెట్టి సామాజిక బాధ్యతలను చేతపట్టారు. పైసపైస లెక్క పెట్టి దినసరి లెక్కలు వేసుకొనే ఆటో డ్రైవర్లు సామాజిక కార్యక్రమాల్లో ఉండడంతో అభినంద నీయమని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు సెలవులో ఉంటే ఆటో రిక్షా కార్మికులు సేవా డ్యూటి లో మునిగి పోవడంతో సామాజిక వేత్తలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, నగరంలోని పలువురు ప్రశంసించారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని కలిసిన ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైం సిబ్బంది

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైమ్ సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో, ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తమ సమస్యలపై ఎంఎల్‌సీ శ్రీపాల్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్ట్‌టైమ్ సిబ్బంది తమకు దీర్ఘకాలంగా ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా




జీతాలపెంపు, ఉద్యోగ భద్రత కల్పించడం, అలాగే ప్రభుత్వ ఖజానా ద్వారా గవర్నమెంట్ కాంట్రాక్టు లెక్చరర్స్‌కు చెల్లిస్తున్న జీతాలను ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైమ్ సిబ్బందికీ వర్తింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈఅంశాలపై ఎంఎల్‌సీ శ్రీపాల్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పార్ట్‌టైమ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైమ్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేని వసతి గృహాలు

**గృహాల పేరుతో అడ్డగోలుగా ఆర్థిక దోపిడి**

**అడ్డగోలుగా పుట్టుకొస్తున్న వసతి గృహాలు(లాడ్జ్)**

**పుట్టగొడుగుల్లా పెరుగుతున్న భోజనశాలలు(హోటల్).**

**ఇంతా నడుస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు.**

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండలంలో అనుమతి లేని వసతి గృహాల పేరుతో లాడ్జిలు, భోజన శాలలు అడ్డగోలుగా ఆర్థిక దోపిడీ చేస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద రెండో జాతర మహా జాతర అయిన వనదేవతల గొప్ప మేడారం జాతరకు భక్తులు నెల ముందు నుండి అధిక సంఖ్యలో మేడారం సమ్మక్క,సారక్క తల్లులను దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేస్తున్నారు. జాతరకు వచ్చేవారు కొంతమంది భక్తులు గోవిందరావుపేట




మండలంలో ఉన్న వసతి గృహాలలో సేద తీరి మరల లక్నవరం సరస్సు, గోవిందరావుపేట, తాడ్వాయి మధ్యలో ఉన్న బ్లాక్ బెర్రీ ఇంకా ఎన్నో ఆహ్లాదకరమైన ప్రదేశాలు చుట్టుపక్కల ఉన్నాయి కనుక రాత్రిపూట వసతి గృహాలలో (లాడ్జ్)లో బస చేసి తిరుగు ప్రయాణం చేస్తున్నారు. గోవిందరావుపేట మండలంలో అనుమతులు లేకుండానే, సరైన ధ్రువ పత్రాలు ఉండకుండానే ఇష్టానుసారంగా లాడ్జిలు నడుపుతూ ఆ లాడ్జిల్లోనే భోజనశాలలు పెట్టి వచ్చి పోయే పర్యాటకులకు, భక్తులకు అధిక ధరలు పెట్టి కుచ్చుటోపి పెడుతున్నారు. ఐఎస్ఐ గుర్తులేని మంచినీటి బాటిల్స్, శీతల పానీయాలు, తేదీ ముగిసిన, నాసిరకపు ఆహార పదార్థాలు అధిక ధరలకు వచ్చిన కస్టమర్లకు అంట కడుతూ సొమ్ములు పోగేసుకుంటున్న వసతి గృహాల, హోటల్ల యజమానులు. వసతి గృహాలకు ఎక్కడెక్కడ నుండి వస్తున్న విటుల దగ్గర నుండి సరైన ధ్రువీకరణ పత్రాలు చూడకుండానే వచ్చిన విటుల నుండి, పర్యాటకుల నుండి అధిక రొక్కం వసూలు చేస్తూ సరైన ధ్రువ పత్రాలు స్వీకరించకుండానే రూములు అద్దెకిస్తున్నారని మండలంలోని ప్రజలు అనుకుంటున్నారు. ఆసియాలోనే అతిపెద్ద రెండో జాతరైన మేడారం సమ్మక్క సారక్క జాతరకు తెలుగు రాష్ట్రాల నుండే కాక, పొరుగు రాష్ట్రాల నుండి కూడా ఎంతోమంది పర్యాటకులు, భక్తులు రాకపోకలు చేస్తున్న సమయాన వారి నుంచి సరైన ధ్రువపత్రాలు సేకరించకపోతే, ఏమైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరు బాధ్యులని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏజెన్సీ ప్రదేశాలలో నడుపుకోవడానికి సరైన ధ్రువీకరణ పత్రాలు ఎవరు ఇవ్వకపోయినా గ్రామపంచాయతీ ఇచ్చిన అరకోరా అనుమతులతో విచ్చలవిడిగా లాడ్జిలు పెట్టుకుంటూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుకుంటూ ఉంటుంటే వాటిపై స్పందించాల్సిన అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని విమర్శలకు తావుతీస్తున్నాయి. గోవిందరావుపేట మండలంలో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని లాడ్జ్ లను, హోటల్ లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, జాతర సమయాన ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకముందే తాగు కట్టుదిట్టమైన చర్యలు లాడ్జిలపై తీసుకోవాలని అధికారులను మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వరంగల్ వార్త

# గతం ఎంతో ఘనం.. ప్రస్తుత ఫ్యాకల్టీపై పెద్ద బాధ్యత ఉంది

**-కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

గతంఎంతో ఘనం – గోల్డెన్ జూబిలీ నేపథ్యంలో ప్రస్తుత ఫాకల్టీపై పెద్ద బాధ్యత ఉందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసి కళాశాల గోల్డెన్ జూబ్లి ముగింపు సమావేశం హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో అదివారం జరిగిన ముగింపు సమవేశంలో పూర్వ విద్యార్థులు, అతిథులు, అహ్వానితులు, విశ్రాంత ఉద్యోగులు, బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఉద్దేశించి ప్రసంగించారు. ఫార్మసి కళాశాల ప్రారంభంలో పని చేసిన అధ్యాపకుల సేవలు మేరువలేనివి అని కొనియాడారు. తక్కవ వసతులు, ప్రతికూల పరిస్థితులు, నిధులలేమి ఉన్నప్పట్టికీ, ఉన్న దానిలో సర్దుకొని గొప్ప పరిశోధన, బోధన జరిగిందని, నాటి విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించబడి, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను పెంచారని కొనియాడారు. ప్రముఖ ఫార్మసి సంస్థ అరబిందో లిమిటెడ్ విశ్వవిద్యాలయా విద్యార్థులకు ప్రాంగణ నియమకాలు, ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రియల్ విజిట్‌లు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు అబినందనలు తెలిపారు. ఫార్మసి పూర్వవిద్యార్థులు విశ్వవిద్యాలయంలో నాలుగు ఎండోమెంట్ లెక్చరులు ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. అంతకుముందు జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలతో ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీరిలో విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థిని అమెరికా సంయుక్త రాష్ట్రాల, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమణ కుమారి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసి కళాశాల జీవితం నేర్పిందని, అభ్యాసనలో క్రమశిక్షణ అవసరమని, రోగి ధృక్పథంతో ఆలోచించాలని, పబ్లిక్ హెల్త్ కేంద్రంగా ఫార్మసిస్ట్‌ఉండాలని, డ్రగ్ తయారీలో క్రిటికల్‌గా అంచనా వేయాలన్నారు. విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థి, అమెరికా సంయక్త రాష్ట్రాల ఎ అండ్ ఎం యూనివర్సిటీ డీన్ డాక్టర్ మన్సూర్‌ఖాన్ మాట్లాడుతూ గొప్పగొప్ప డ్రగ్స్ యూనివర్సిటీ ల్యాబ్‌లలోనే తయారన్నారు. యూనివర్సిటీ, ఇండస్ట్రీ కొలాబరేషన్ విశ్వవిద్యాలయ అబివృద్ధిలో చాల ఉపయోగపడుతుందన్నారు. సైన్సు గొప్పతనం హెల్త్‌కేర్ అభివృద్ధిపైనే ఉందన్నారు. గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశాల కన్వీనర్, అమెరికా సంయక్త రాష్ట్రాల ఎ అండ్ ఎం. యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సాంబారెడ్డి మాట్లాడుతూ ఇండియన్ సిటిజెన్‌గా గర్వ పడుతున్నా అన్నారు. హైదరాబాద్ యూరో మెడికేర్ లిమిటెడ్ అధినేత, పూర్వవిద్యార్థి డాక్టర్ జే.రాజమౌళి మాట్లాడుతూ మార్కెటింగ్‌పై పట్టుపెంచుకొని ఉత్పాదనపై దృష్టి పెట్టాలి అని, మంచి పుస్తకాలు చదవాలన్నారు. గోల్డెన్ జూబ్లి సందర్భంగా నిర్వహించిన పోటిల విజేతలకు బహమతులు, అలుమ్నికి మెమెంటోలు, సహకరించిన వారికీ అబినందనలు శాలువా, బోకే, మోమెంతో తో సన్మానించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య వి.రెడ్డి, ఆచార్య వి.కిషన్, ఆచార్య సాంబారెడ్డి, ఆచార్య ఎన్. ప్రసాద్, ఆచార్య జే.కృష్ణవేణి, ఆచార్య గాదెసమ్మయ్య, ఆచార్య వై. నరసింహారెడ్డి, డాక్టర్ స్వరూపారాణి, డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ షాయేద, డాక్టర్ రాజు తోట, డాక్టర్ జే. రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# మన దేశ భవిష్యత్ పాఠశాలలోనే

**- ప్రభుత్వ విద్యద్వారానే ఆత్మవిశ్వాసం**

**- యుటీఎఫ్ ఒక క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయసంస్థ**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మన దేశ భవిష్యత్ పాఠశాలలోనే ఉంటుందని, కావున ప్రభుత్వ పాఠశాలలపై మీరు ప్రజల్లో నమ్మకం తీసుకరావాలని, ప్రైవేటు విద్యకంటే ప్రభుత్వ విద్య ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోగల మాంగళ్య ఫంక్షన్‌హాల్‌లో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, జనగామ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్ ఆధ్వర్యంలో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర విద్యాసదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి ధనసరి సీతక్క, మాజీ ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనమంతా ప్రభుత్వ విద్యాలయాలలో విద్యాభ్యాసం చేసినవారమేనని, ఎర్రజెండా నీడలో అనేక విలువలు నేర్చుకున్నానని తెలిపారు. ఐతే ప్రభుత్వ విద్యాసంస్థలలో మంచి మేధావులు ఉంటారు కానీ ప్రైవేట విద్యాలయాలలో ఉన్నవారికి అంతగా నాలెడ్జ్ ఉండదని, ప్రైవేటు విద్యకంటే ప్రభుత్వ విద్య ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందన్నారు. అందులో ఒక ఐఏఎస్ కానీ, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉంటుందన్నారు. పార్లమెంట్‌లో అమిత్‌షా అంబేద్కర్ అంటే ఏం వస్తుందని దేవుడుని మొక్కితే స్వర్గం పోతామన్నాడు కానీ మన స్వర్గం పోతామో తెలియదుకానీ రాజ్యాంగంను కాపాడితే దానికి నిదర్శనం తానేనన్నారు. తనకు పంచాయతీరాజ్ మంత్రి పదవి ఇచ్చేముందు ముఖ్యమంత్రి తన చదువుగురించి తెలుసుకుని ఇచ్చారన్నారు. ఒక అట్టడుగు ఆదివాసీ బిడ్డకు వచ్చిన గౌరవంగా నేను భావిస్తూ ఆవిధంగా నడుచుకుంటున్నానని తెలిపారు. రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ సమస్యలు కొంతమేర పరిష్కరించబడ్డాయని, పీఆర్‌సీ, ఏరియల్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నమాట వాస్తవమేనని, ఆ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లుతానన్నారు. అదేవిధంగా హెల్త్‌కార్డ్స్, కారుణ్య నియామకాలు, గురుకుల పాఠశాల సమస్యల గురించి కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లుతానని, మన దేశ భవిష్యత్ పాఠశాలలోనే ఉంటుందని, కావున ప్రభుత్వ పాఠశాలలపై మీరు ప్రజల్లో నమ్మకం తీసుకరావాలని కోరారు. మీ హక్కులతోపాటు



విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని కోరుతున్నానని, ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్పోరేషన్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని, కావున కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న పేదల వ్యతిరేక చట్టాలపై ప్రజలకు, విద్యార్థులకు మీద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**- యుటీఎఫ్ ఒక క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయసంస్థ..: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

యుటీఎఫ్ ఒక క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయసంస్థ అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడి అన్నారు. గతంలో తాను యుటీఎఫ్ నాయకులతో ఎస్‌ఎఫ్‌ఐలో రెండు దశాబ్దాలు పనిచేశానన్నారు. నాకు విద్యారంగంపై, విద్యాసమస్యలపై వీరిద్వారానే నేర్చుకున్నానని తెలిపారు. 2014లో తనదగ్గరకు వచ్చిన అన్ని సమస్యలను ప్రభుత్వానికి విన్నవించానని, మీ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడడానికి మీ పాత కామ్రేడ్ ఉన్నాడని మర్చిపోవద్దన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎవరూ దీటుకాదని, కానీ.. ప్రభుత్వ స్కూళ్లపై విశ్వాసం సన్నగిల్లిపోతుందన్నారు. దీనిని సరిదిద్దాలంటే అది మీ చేతుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో 40శాతానికి ప్రభుత్వ విద్యా వ్యవస్థ తగ్గిపోయిందని తెలిపారు. మీ సమస్యలను అసెంబ్లీలో మాట్లాడాలని మంత్రికి విన్నవిస్తున్నట్లు తెలియచేశారు.

# సర్పంచ్‌లు లేకుండా ఫోరం ఎన్నిక ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**- మార్కెట్ కమిటీచైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న**

బచ్చన్నపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :



మండలంలోని సర్పంచులు లేకుండా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవడం పూర్తిగా హాస్యాస్పదమని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న తీవ్రంగా విమర్శించారు. మండల సర్పంచుల ఆధ్వర్యంలోనే సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఫోరం అనేది గ్రామ పాలనకు కీలకమైన వేదిక అని, అలాంటి ఫోరం ఎన్నికల్లో మండల సర్పంచులను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సర్పంచుల సమిష్టి అభిప్రాయాలు, సూచనలు లేకుండా ఫోరం అధ్యక్షుడిని ఎంపిక చేయడం వల్ల గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలు సరైన రీతిలో ప్రతిబింబించవని పేర్కొన్నారు. మండలస్థాయిలో గ్రామాల మధ్య సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగం కోసం సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందువల్ల మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొనే విధంగా సమావేశం నిర్వహించి, ప్రజాస్వామ్య పద్ధతిలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత అధికారులు, నాయకులు జాగ్రత్త వహించాలని, సర్పంచు లభవిష్యత్తులో ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత అధికారులు, నాయకులు జాగ్రత్త వహించాలని, సర్పంచుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని శ్వేతా వెంకన్న కోరారు.

# గాంధీపేరు తొలగింపుపై కాంగ్రెస్ నిరసన

జనగామ టౌన్, ప్రభాతవార్త

జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పార్టీ నాయకులు కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించిన ఆదివారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, అటువంటి మహాత్ముని పేరును పేదల ఉపాధికి భరోసాఇచ్చే పథకం నుంచి తొలగించడం గాంధీ ఆశయాలపై, దేశ చరిత్రపై చేసిన దాడి అన్నారు. గ్రామీణ పేదల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకానికి గాంధీపేరు ఉండటం గర్వకారణమని, ఆ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం తన గాంధీ వ్యతిరేక వైఖరిని మరోసారి బయటపెట్టిందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఉపాధిహామీ పథకానికి తిరిగి ‘మహాత్మాగాంధీపేరును పెట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను ఉద్ధృతం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేడ శ్రీనివాస్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..:**

జనగామ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

## జనగామ వార్త



# ఉచిత కంటివైద్యశిబిరం

బచ్చన్నపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :



బచ్చన్నపేట సర్పంచ్ అల్వాలా నర్సింగరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శ్రీ సరోజినీ కంటి హాస్పిటల్ వారు బచ్చన్నపేట పేట సర్పంచ్ అల్వాలా నర్సింగ రావు ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి చుక్కల మందు, టాబ్లెట్స్ అందించారు. సర్పంచ్ నర్సింగ రావు మాట్లాడుతూ జనగామ శ్రీ సరోజినీ కంటి పరీక్షలుచేసి మందులు ఉచితంగా ఇవ్వడం, వచ్చినా పేషంట్లకు కంటి చూపుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారన్నారు. ఈశిబిరం ద్వారా 500మందికి పైగా చికిత్స చేయించుకున్నారని, ఇలాంటి హాస్పిటల్ వారు ముందుకొచ్చి పేదవారికి వైద్య అందించాలని వారు కోరారు. వారికీ కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, ఈసందర్భంగా మండలకేంద్రంలో శిబిరంనిర్వహించన సరోజినీ హాస్పిటల్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండొ వార్డు సభ్యుడు కర్రె ప్రశాంత్, వార్డ్‌మెంబర్ దేవర కొండా మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక



తరిగొప్పుల, డిసెంబరు 28 ప్రభాతవార్త :

బిఆర్ఎస్ మండల నాయకుడు భూక్య జుమ్లాల్ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. కలిసిన వారిలో అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ బైకని రమ బాలరాజ్, ఉపసర్పంచ్ కిషన్, దామెర థామస్, చింతల జైపాల్, పోగుల అశోక్, మైకేల్, టోనీ తదితరులు ఉన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు

**- రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

రఘునాథపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :



చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ దుకాణదారులు ఎవరు నిషేధిత చైనా మాంజాను విక్రయించకూడదని వారు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరుపుతే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. చైనా మాంజా వలన ద్విచక్ర వాహనదారులు, పాదాచారుల మెడలు, మొఖము కోసుకోపోయి ప్రాణాపాయం సంభవిస్తుందని, ఆకాశంలో ఎగిరే పక్షులు దారంలో చిక్కుకొని తీవ్రంగా గాయపడడం మరణించడం జరుగుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు తగు సూచనలు చేయాలని వారు సూచించారు.

# రెడ్డిల 2026నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## -నూతన రెడ్డి సర్పంచులకు సన్మానం



నర్సంపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ఆదివారం రెడ్డి శుభకార్య వేదిక ప్రాంగణ కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మరియు నూతన సర్పంచులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, జగిత్యాల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మొట్ల వెంకట రమణారెడ్డి, నర్సంపేట అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ పున్నం రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డిలు పాల్గొనగా మహ్మదాపురం మధిర బుధరావుపేట గోపాలపురం చెన్నారావుపేట ముదిగొండ గ్రామాల నూతన సర్పంచులుగాలను శాలువా బొకేలతో సన్మానించగా 2026 సంవత్సరపు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గోపి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 11 ఓసి సింహ గర్జన బహిరంగ సభకు రెడ్డికుల బాంధవులతో రెడ్డి కుల బంధువులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈడబ్ల్యూఎస్ 5 సంవత్సరాలకు పెంచడం విద్యాయందు ప్రభుత్వం నుండి రెడ్డి బీద బడుగు ప్రజలకుసంక్షేమ పథకాల పోరాటాలపై పోరాడాలని కోరారు.ఏసిపిలు డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ బీద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాజ సేవలోకి సర్పంచులుగా వచ్చిన కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, జగిత్యాల ఏసిపి మోట్ల వెంకటరమణారెడ్డి ,నర్సంపేట ఏసీబీ రవీందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంద్రు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబు రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, మోట్ల లావణ్య,నూతన సర్పంచులు గోగుల శ్రీనివాస్ రెడ్డి కోమల, కటుకూరి వీరారెడ్డి,పరుపాటి పద్మా రఘుపతి రెడ్డి,శ్వేతా చైతన్య రెడ్డి ,పొన్నం రంగారెడ్డి, కట్కూరు విజయలక్ష్మి, నరేందర్ రెడ్డి,పెసరు రాణి గోవర్ధన్ రెడ్డిలకు ఘనంగా సన్మానించగా తొగరు మల్లారెడ్డి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి రెమిడి శ్రీనివాస్ రెడ్డి పల్లె శ్రీనివాస్ రెడ్డి బుర్ర మోహన్ రెడ్డి మోతె జైపాల్ రెడ్డి కట్కూరి జైపాల్ రెడ్డి బి కేశవరెడ్డి మోతే సంపత్ రెడ్డి కుందూరు వెంకటరెడ్డి గోగుల ప్రతాపరెడ్డి గురజాల తిరుపతిరెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి మోతె అరుణాదేవి బుర్ర నర్మదా ఎర్ర హైమావతి చల్ల శోభ పలు మండలాల గ్రామాల రెడ్డి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 25వ మండల పూజ ముగింపులో దివ్య పడిపూజ



నర్సంపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త

నర్సంపేటలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో 25వ మండల పూజ ముగింపులో దివ్య పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ పూజలో ఇరుకు కోటేశ్వరరావు సాగర్ బండారుపల్లి చెంచారావు రాజేందర్ త్రివేణి నాగేశ్వర్ కుసుమకుమారి కుటుంబ సభ్యులు పాల్గొనగా బ్రహ్మశ్రీ శ్రీమాన్ కే పద్మనాభ నమోద్రి కేరళ వాస్తవ్యులు తాంత్రిక పూజలో మాలధర స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా పదినెట్టాంబడి పై మాలదల స్వాములు ఇరుముడితో దర్శనం చేసుకోగా దివ్య పడుకుజ ఘనంగా సాగింది.ఈ కార్యక్రమంలో మాధవ శంకర్, సైఫా సురేష్,దొడ్డ రవీందర్, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు,మల్యాల రాజు, భజన మండలి గురుస్వాములు, అర్చకులు, మాలదార స్వాములు, భక్తులు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నెక్కొండ,డిసెంబర్ 28,ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు బక్కి అశోక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో ముందు ఉండి దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఎన్నో సంవత్సరాల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల



శ్రీనివాస్ మాదటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కోశాధికారి కేవీ సుబ్బరెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగంప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ కలిల్ కొనిజెటి బిక్షపతి సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి కొంగర దినేష్ వార్డ్ మెంబెర్స్ మహమ్మద్ అమీర్ చల్లా విష్ణు రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరాపు శిరీష రాము బానోత్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు వజ్రాల వెంకట్ రెడ్డి మువ్వ వెంకటేశ్వర్లురెడ్డి బత్తుల సుబ్బారెడ్డి ఇదునూరి ప్రభాకర్ వివిధ గ్రామాల సర్పంచ్ కొల లక్ష్మణ్ డేక్క ఎల్లయ్య బానోత్ రమేష్ రాథోడ్ జనార్ధన్ సముద్ర లా కనుకయ్య వివిధ గ్రామ ల సర్పంచ్ లు ఉపసర్పంచ్ బుద్దె సంపత్ కాంగ్రెస్ నాయ కులు శంకర్ నాయక్ దుడిమెట్ల రాజమోళి బర్ల వీరభద్రం గడుదాస్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## 30న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

నర్సంపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానము నర్సంపేట 30-12- 2025 మంగళవారం రోజున ఉదయం 5 గంటలకు వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం జరుగును అని ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి తెలిపారు.భక్తులు ఈ దర్శనం చేసుకొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుబ్బ రమేష్, కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి సింగిరికొండ రవీందర్,ముఖ్య సహదారులు బాల్నే సర్వేశం,కమిటీ సభ్యులు రామగోని సుధాకర్, చింతల నిరంజన్,ఆలయ అర్చకులు ముడుంబైయ్ రామానుజ చార్యులు పాల్గొన్నారు.

# ఓసి సింహ గర్జన విజయవంతం చేయాలి

నల్లబెల్లి, డిసెంబర్ 28,ప్రభాతవార్త

జనవరి 11న వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీలో జరగబోయే ఓసి సింహ గర్జన సభను అన్ని కుల సంఘాల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదివారం ఓసి జేఏసీ గర్జనకు సంబంధించిన సమావేశాన్ని మండల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఓసి కులాలలోని



నిరుపేదలు సమాజంలోని రోజు రోజుకు దుర్భర జీవితం అనుభవిస్తూ కాలాన్ని దీనంగా వెళ్లబుచ్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మన హక్కులను సాధించుకునేందుకు పార్టీలకు అతీతంగా ఉద్యమించే సమయము ఆసన్నమైందని ఆయన గుర్తు చేశారు.మన సమస్యల పరిష్కారం మన హక్కుల సాధన కోసం.జనవరి 11న వరంగల్ పట్టణంలో జరిగే ఓసి సింహ గర్జన సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అనంతరం సింహాగర్జనకు సంబందించిన గొడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షులు మల్లాడి జయపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా, వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వరరావు, అన్ని కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నెక్కొండ,డిసెంబర్ 28,ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కడారి రాములు తల్లి కడారి ఎల్లమ్మ గారు అనారోగ్యంతో మరణించాగా వారి మృతదేహనికి నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ యాదవ్, ధోనికేనా సారంగపాణి,గ్రామ క్లస్టర్ ఇంచార్జ కారింగుల సురేష్ గౌడ్, బండా సత్యనారాయణ రెడ్డి, సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్,మాజీ సర్పంచ్లు సింగారపు భాస్కర్, మారంపల్లి కొమ్మలు ఉప సర్పంచ్ గాడిదుల రాజశేఖర్,కో అప్షన్ సభ్యులు చార్ల మోహన్ రెడ్డి, దొమ్మటి పురుషోత్తం,వార్డు సభ్యులు మాతంగి రాజు, కొంకాల సతీష్, నాయకులు మంగళపల్లి వెంకటేశ్వర్లు,మాతంగి అనిల్, మాతంగి కళ్యాణ్, ఒగ్గు వెంకటేష్, కడారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

చెన్నారావుపేట,డిసెంబర్ 28,ప్రభాతవార్త

ఇటీవలే నూతనంగా ఎన్నికైన ముదిరాజు కులానికి చెందిన సర్పంచుల సన్మాన మహాసభ వాల్ పోస్టర్లనుజల్లి గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా ముదిరాజు యూత్ కన్వీనర్ కాటా కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్



ప్రసాద్ ముదిరాజ్ పిలుపు మేరకు ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్ర భారతి లో పరిచయాలతో పాటు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందుకు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద చెట్టబోయిన శ్రీనివాస్, దొంతర బోయిన కొమ్మలు, దొంతర బోయిననరేష్, శమంతల రమేష్,గడ్డల రాజు, దొంతర బోయిన స్వామి, చెట్టబోయిన స్వామి, గొర్రె సాంబయ్య, కాటా సమ్మయ్య, శాంతల మొగిలి, చట్టబోయిన మల్లేశం, దొంతరబోయిన నాగమల్లు, మంద రాజేష్,మంద రాజాలు, కుక్కలు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఐఎన్టీయూసీ నిరంతర పోరాటం

**భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో ఐఎన్టీయూసీ చేపడుతున్న పోరాటాలను ఓర్వలేక కొంతమంది చేస్తున్న దిగజారుడు విమర్శలు సిగ్గుచేటని భూపాలపల్లి ఏరియా ఇంచార్జి వైస్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కలను నిజం చేయడానికి, ఏడాది పన్నెండు నెలలు పనిచేస్తే నాలుగు నెలల జీతం ఆదాయపన్నుకే వెళ్లిపోతున్న పరిస్థితుల్లో కనీసం పెర్క్స్‌పై అయినా ఆదాయపన్ను మినహాయింపు కల్పించి కార్మికులకు ఆర్థిక ఉపశమనం కలిగించేందుకు ఐఎన్టీయూసీ శ్రమిస్తోంది. అలాగే 3,700 విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉండటంతో డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీని అధికారులకు చెల్లించేలా ప్రభుత్వ, యాజమాన్యంతో చర్చలు, మారుపేర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు



మార్పు అవకాశం కల్పించేందుకు కృషి, మెడికల్ బోర్డులో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపే చర్యలు, ఐఎన్టీయూసీ కార్యాచరణలో భాగమే అన్నారు. సింగరేణి భవిష్యత్తును కాపాడేందుకు కొత్త గనుల సాధన, డిస్మిస్డ్ కార్మికులకు మరో అవకాశం కల్పించాలనే దిశగా యాజమాన్యాన్ని ఒప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్న వేళ, ఐఎన్టీయూసీకి మద్దతుగా నిలవాల్సిన కొన్ని సంఘాలు "అమ్మ పెట్టదు అడక్కు తిననివ్వదు" అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేయడం కార్మిక వర్గాన్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఐ ఎన్ టి యు సి అనేక విజయాలను సాధించిందని ఇందులో డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వేలంపాటల్లో పాల్గొని సంస్థను రక్షి ంచుకునేలా ప్రభుత్వాన్ని ఒప్పించడం, కాంట్రాక్టు కార్మికులకు దేశంలోనే ప్రత్యేకంగా లాభాల బోనస్ పంపిణీ, ప్రమాదంలో మృతి చెందితే కుటుంబాలకు రూ.1.20 కోట్లు ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.40 లక్షల ప్రమాద బీమా సౌకర్యం సాధించడం జరిగిందన్నారు. కొత్త బొగ్గు బ్లాకుల సాధన, విజిలెన్స్ కేసుల పరిష్కారం, ఉద్యోగాల సృష్టి, కార్మికులపై జరుగుతున్న అన్యాయాల నిర్మూలన వంటి అనేక అంశాలను సెమినార్ హాల్లో కూర్చుని కార్మిక సమస్యలపై చర్చించడం తప్పు కాదని, సిఎండి తో, ఇతర అధికారులతో సమావేశం జరిగిందని తప్పుడు ప్రచారం చేయడం అనైతికమని స్పష్టం చేస్తున్నాం. అబద్ధ ప్రచారాలను నమ్మే స్థితిలో కార్మిక వర్గం లేదనీ అన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ఐఎన్టీయూసీ వాదం ఒక్కటే!!కార్మికుల సంక్షేమం, కార్మికుల హక్కుల పరిరక్షణ. ఇప్పటికైనా ఇలాంటి దిగజారుడు ప్రచారాలు మానుకోకపోతే, కార్మికులే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, కేంద్ర కమిటీ నాయకులు జోగబుచ్చయ్య, పసునూటి రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు శేషారత్నం, వేణుగోపాల్, సంపత్, రాజు, బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల శంకర్ పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కట్ట రామచంద్రమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకాగా ఎన్నికల అధికారి గోపాల్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగుల ఏకాభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షులుగా మరో మారు కట్టా రామచంద్ర మూర్తి, ప్రధాన కార్యదర్శిగా పగడాల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా గాదం పోచయ్య, ఠాకూర్ విక్రమ్ సింగ్ ,కట్ల రమణారెడ్డి, లింగంపల్లి పాపారావు, అసోసియేట్ అధ్యక్షులుగా అడపా రాజయ్య, ఫైనాన్స్ సెక్రటరీగా జరుపుల ధన్సింగ్ నాయక్, జాయింట్ సెక్రటరీగా కొండ బత్తుల రాజేందర్, నారాయణరెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీగా మార్త వెంకటరమణ, బి లక్ష్మణరావు, సెక్రెటరీగా పుప్పాల రామారావు, మహేందర్ రెడ్డి, లావుడియా రామ్ నాయక్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీమతి శ్రీ సావిత్రి రామచంద్రమూర్తి దంపతులను ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కట్టా రామచంద్రమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపుమేరకు కార్యక్రమాల నిర్వహణ చేపడతామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.

# చిట్యాల లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త ;**



మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు గంగాధర్ రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన పార్టీ జెండాను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న స్థాపించబడినదని,పార్టీని ముంబై లో అలన్ అక్టేవిమన్ హదమ్ స్థాపించినట్లు చెప్పారు. మొదటి అధ్యక్షుడు గా వోమేన్ చంద్రబెనర్జీ ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని గుర్తు చేశారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని స్పష్టం చేశారు. మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, రాష్ట్ర నాయకుడు దొబ్బెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, సర్పంచులు సిరిపల్లి జంపయ్య, నక్క భాస్కర్, కాసం రాజిరెడ్డి, మట్టికే సుజాత రవీందర్, మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, గుర్రపు సుజాత తిరుపతి, మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం, గజ్జి రవి, నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, సిలుముల రాజమోళి, జాలిగపు భద్రయ్య, చిలుకల సదానందం, కొర్రి సాంబశివుడు, ఏకు కిషన్, బుర్ర కృష్ణ, సర్వ శరత్, బొమ్మ కిరణ్, నాగరాజు, బండిరాజు, ఉయ్యాల రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలి

**పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**




గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధహక్కును రద్దు చేసే కుట్రలో భాగమే కేంద్ర ప్రభుత్వం సి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకు వస్తుందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దుచేసి మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని లేకపోతే దరిద్ర రేఖకు దిగువనున్న పేదలకు త్రీవమైన నష్టం జరుగుతుందని రివల్యూమ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 41వ అధికరణ ప్రకారం ఉపాధి హక్కుకు అనుకూలంగా 2005 సంవత్సరములో ప్రజలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వము మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుక వచ్చిందని అన్నారు. గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు కూలీలు ఉపాధి పొందుతూ జీవన భృతి కొనుగోలు శక్తి కలిగి ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు గ్యారెంటీ కలిగిన చట్టాన్ని 200 రోజులకు పెంచి దినసరి కూలీ పెరిగిన ధరలకు అనుకూలంగా చేయాలని డిమాండ్ చేస్తుంటే ఉన్న చట్టాన్ని రద్దు పరుస్తూ వి బి జి రామ్ జి పేరుతో అనేక షరతులతో చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబిజి రామ్ పేరుతో తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేయకపోతే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బి ఎస్ ఆర్ అసోసియేట్ ఆధ్వర్యంలో రతన్ టాటా జయంతి వేడుకలు

### జిల్లా కేంద్రంలో ఘనంగా 88వ జయంతి కార్యక్రమం

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బిఎస్ఆర్ అసోసియేట్ బిల్లా రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తానికి పెంచిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా 88వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలోనే కాకుండా సేవ విలువలు నిజాయితీతో దేశానికి మార్గదర్శిక నిలిచిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు ఆయన జీవితమంతా సమాజ సంక్షేమం యువత సాధికారత విద్య వైద్య రంగాల అభివృద్ధికి అంకితం చేసిన మహానుభావుడని అన్నారు నేటితరం యువత ఆయన సేవా భావాన్ని క్రమశిక్షణను నైతిక విలువలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బి ఎస్ ఆర్ అసోసియేట్స్ సభ్యులు, పాత రాజేష్,క్యాతం సతీష్ కుమార్, పినుమల్ల రమేష్, క్యాతరాజు సాంభమూర్తి, శంకరమూర్తి, ఎల్పుల దేవేందర్ రెడ్డి, బడితల సంతోష్ ,సునీల్,చెన్నూరి శేకర్,సంపత్ తోపాటు యువకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని రతన్ టాటా గారి సేవలను స్మరించుకున్నారు.



# పెరిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజు

**ముత్తారం, ప్రభాతవార్త:**

పెరిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా కాల్వశ్రీరాంపూర్ మండలం మోట్లపల్లికి యువకుడు దొమ్మటి రాజు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య ఆయనను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పెరిక కులస్తులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి, కుల సంఘం అభివృద్ధికి జిల్లా కమిటీతో కలిసి పని చేయాలని సూచించారు. తనకు ఈ పదవీ అప్పగించినందుకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి



ముత్తయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రే సురేందర్, జిల్లా అధ్యక్షులు గోవిందుల ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం తిరుపతిలకు దొమ్మటి రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశానికే దిక్సూచి కాంగ్రెస్

**-ఉపాధిహామి పథకంలో గాంధీ పేరు తొలగింపులో నిరసన**

**బయ్యారం,డిసెంబర్28,ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్ర్యం తీసుకరావడంతో పాటు సామాజిక మార్పులకు, అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం బయ్యారం మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మధుకర్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటనారాయణలు జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాత్మగాంధీ పేరును తొలగించి ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసేలా బిజెపి కుట్రలు చేస్తుందని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ 1885డిసెంబర్28న ముంబైలో కేవలం 26మందితో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రస్థానం, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించే స్థాయికి ఎదిగిందన్నారు. విద్య, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ఐఐటిలు నవోదయ, సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ దూరదృష్టికి నిదర్శనం అన్నారు. బ్యాంకుల జాతీయకరణ ద్వారా ఆర్థిక ఫలాలను సామాన్యులకు అందించామన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చి రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచర ణతో ముందుకెళాతమన్నారు. పేదలకు మేలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, సంపత్, నర్సయ్య, నాగరాజు, సుమన్, శ్రీను, పార్వతి, ఉపేందర్, సంజీవరెడ్డి, సంజీవరెడ్డి, వెంకట నారాయణ, నిర్మలరెడ్డి, వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

**బయ్యారం,డిసెంబర్28,ప్రభాతవార్త:**



నేటి నుండి మహబూబాబాద్ మండల వ్యాప్తంగా యూరియా బుకింగ్ ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలిపారు. ఆదివారం స్థానిక రైతువేధికలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఏడిఏ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా/రైతు బదులుగా ఏవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. యూరియా బుకింగ్ సమయంలో పట్టాపాస్‌బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు ఓటిపి వస్తుందని ఆ ఓటిపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎలాంటి అవకతవకలకు తావుండదన్నారు. బుక్ చేసుకున్న యూరియాను 24గంటల లోపు తీసుకెళ్లాలని, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మరల బుక్ చేసుకోవచ్చని భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుందన్నారు. ఈ యాప్ ద్వారా పట్టా పాస్‌బుక్ కలిగిన రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ పాస్‌బుక్ కలిగిన రైతులు, పట్టాపాస్‌బుక్ లేని రైతులు(సంబందిత ఏఈవోను సంప్రదించడం ద్వారా), కౌలు రైతులు యూరియాను బుక్‌చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి ప్రతి 15రోజుల వ్యవదిలో విడుతల వారిగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమల్లో ఉందని దీంతో యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడంతో పాటు అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడబడుతుందన్నారు. మండలంలోని రైతులు సహకరించి ఈ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ విధానాన్ని మండలంలోని గురిమెళ్ల, గౌరారం, ఉప్పలపాడు, బాలాజిపేట, బాల్యతండా, వెంకట్రాంపురం, జగ్గుతండా, బయ్యారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, సొసైటి సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో చేయూత

**గార్ల,డిసెంబర్28,ప్రభాతవార్త:**



టేకుల మండలంలోని రామంద్రపేటలో రెడ్‌స్టార్ యూత్ సభ్యులు పొలెపొంగు రాజేష్, ఉపేందర్‌ల తల్లి సుజాత ఇటీవల అనారోగ్యంతో మరణించగా రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్‌రావు, సిపిఎం మండల నాయకులు చింత ఎల్లయ్య, మల్లెల నాగమణి, మౌనికల చేతుల మీదుగా క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక చేయూత అందించారు. కమిటీ సభ్యులు నరేష్, వెంకట్, చిన్నవెంకట్, సుధీర్, సాయి, వినీత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా భూ,నీల గోదా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**గార్ల,డిసెంబర్28,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ భూ,నీలా గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామికి కన్నుల పండుగగా పుష్పార్చన నిర్వహించారు. ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, కుంకుమ, పసుపు, గంధం, పూలు సమర్పించి ప్రత్యేక తులసి, గజమాలతో అంగరంగ వైభవంగా అలంకరించి మండపంలో వేయింపు చేశారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్ స్వామివారి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు వివిధ రకాల పూలు, సుదర్శన చక్రం, విష్ణుచక్రం, శంకుచక్రం, ఓంకారం, స్వస్తిక్, గోవిందా నామాలతో అలంకరించి విశేష పుష్పార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. రమేష్‌బాబు, కుటుంబరావు కనకమ్మ, వేణుగోపాల్, కవిత, శ్రీనివాస్, కవిత, ఉపేందర్, అరుణ, శ్రీనివాస్ లక్ష్మి, సత్యనారాయణ, రమాదేవి, రంగారావు, తరంగిణి, రవికుమార్, పాండు రంగారావు, నాగేశ్వరావు, సతీష్, రమా, జయా పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**చిన్నగూడూరు,డిసెంబర్28,ప్రభాతవార్త:**

జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.

**-కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన:**

ఉపాధిహామి పథకం పేరులో మార్పు, ఫొటోను తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మండలపార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, గుండంరాజుపల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు మురళీధర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జంపాల శోభ, చిన్నగూడూరు సర్పంచ్ బత్యం రమేష్, ఉపసర్పంచ్ జీవన్ బిక్కునాయక్, శ్రీను, అనిల్, సోమన్న, ఉప్పలయ్య, ఆదాం పాషా, రఫీ, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ అగ్రభాగాన నిలిచింది

**-ఘనంగా జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం**

**-జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళినాయక్**

**మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:**



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రభాగాన నిలిచిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 1885డిసెంబర్ 28న ఏవో హ్యూమ్ నాయకత్వంలో ఆవిర్భావించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వతంత్ర్యాన్ని సముపార్జించడమే కాకుండా బ్రిటీష్ సామ్రాజ్యంలో వలసవాద వ్యతిరేక ఉద్యమాలకు ఊపిరి ఊదిందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే, ప్రజలు ఐక్యమత్యంతో జీవించాలంటే మళ్లీ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, అర్బన్ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రం, సీనియర్ నాయకులు ఎం.డి అరుణ్, మాజీ వార్డు కౌన్సిలర్లు పాతురాజు రాజు, లక్ష్మి, కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ, సత్యమనోరమ, చెన్నూరి విజయలక్ష్మి, నారాయణ నాయక్, బోడ రవినాయక్, గాడిపెల్లి వెంకన్న, విజయ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**గార్ల,డిసెంబర్28,ప్రభాతవార్త:**



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆదివారం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు తాళ్లపెల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్‌పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, జాతీయ స్త్రీశక్తి అవార్డు గ్రహిత శంషాద్‌బేగంలు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత కోసం పనిచేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరును మారుస్తూ దానిలో గాంధీ పేరును విస్మరించిన బిజెపి ప్రభుత్వం గద్దె దిగేంతవరకు దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమని స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద గాంధీజి చిత్రపటాలను చేతపట్టుకొని ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, సర్పంచ్ పార్వతిహతిరాంనాయక్, రాము, యాకుబ్‌పాషా, రామ్‌కుమార్, కుమార్, మోహిన్‌ఖాన్, ఉపేందర్‌రెడ్డి, రాజశేఖర్, సతీష్, సుందర్, బాబు, భానుజోహార్, సర్వేశ్‌నాయక్, మహరాజ్, సత్తార్మియా, ఐలేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి పేదల బాధలు పట్టవు

### జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్

నరసింహుల పేట డిసెంబర్ 28 (ప్రభాతవార్త)

మోడీ ప్రభుత్వానికి పేదల సంక్షేమం పట్టదని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు చిర్ర సతీష్ గౌడ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బహుళ ప్రయోజనాలను ఆశించి నిరుద్యోగ రైతు కూలీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారిని ఆదుకోవాలని ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు నాడు ప్రవేశపెట్టిన పథకాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ వర్గాల ప్రజల కొమ్ముకాస్తున్నాయని ఇలాంటి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని రద్దు చేస్తే ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.

## వద్దిరాజుల సహకారం

### ఫలించిన సర్పంచ్ శోభన్ సంకల్పం

### కట్టుకాల్వ తండా, దుర్గమ్మ గుడి పునర్నిర్మాణానికి శ్రీకారం

ఇనుగుర్తి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):

ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కట్టు కాలువ తండా వాసులకు అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్ తాను ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో గెలిస్తే నెరవేరుస్తానన్న హామీ అమలుకై తొలి అడుగు వేశారు. గాయత్రి గ్రానైట్ గ్రూప్స్ అధినేత వద్దిరాజు కిషన్,



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రల సహకారంతో తండాలోని దుర్గమ్మ గుడి ప్రాంగణంలో బోర్ వేయించి గుడి పునర్నిర్మాణ పనులకు గ్రామస్తులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. దాదాపు 3 లక్షల వ్యయంతో ఆలయ ప్రాంగణంలో బోర్ నిర్మాణం మరియు ఆలయ పరిసరాలలో నిర్మాణాల పనులను సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. హామీ ప్రకారం దుర్గమ్మ గుడి పనులను ప్రారంభించేలా కృషి చేసిన సర్పంచ్ శోభన్ ను తండా ప్రజలు అభినందించారు. నిర్మాణాలకు సహకరించి వద్దిరాజు కిషన్, ఎంపీ రవిచంద్ర మరియు సోదరులకు సర్పంచ్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యగారిపల్లి ఉప సర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు, మాజీ ఎంపీటీసీ మాలోత్ మంజుల మంగ్యానాయక్, వార్డు సభ్యులు నునావత్ యాకూబ్, బానోత్ స్వరూప, సంధ్య నాయక్, మాలోత్ జ్యోతి, భద్రునాయక్, మామిడి భవాని, కిరణ్, మలిశెట్టి రవి, బొల్లు సంపత్, తూటి సోమయ్య, నూనావత్ వెంకన్న, నునావత్ మోహన్, భూక్యా చంద్రు, నానావత్ గణేష్, నూనావత్ ధామ, వెంకట్రామ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం కష్టపడండి భవిష్యత్ మీదే

నెల్లికుదురు, డిసెంబర్ 28, (ప్రభాతవార్త)

కేసీఆర్ కోసం, కేసీఆర్ పార్టీకోసం మనందరం కష్టపడుదామని, ముందు భవిష్యత్ అంతా బిఆర్ఎస్‌దేనని, పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలదని బిఆర్ఎస్



వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ తెలిపినట్లు మండలంలోని నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్యరమేష్, ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా కేంద్రం మహబూబాద్‌లో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీనుండి గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి కేటీఆర్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లతో కలిసి నైనాల గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లతోపాటు, అన్ని వార్డు సభ్యులు పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్‌ను కలిసినట్లు పుష్పగుచ్ఛాన్ని అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండంపల్లి వెంకటసాయిలు, వాసిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వాసిరెడ్డి యాదగిరిరెడ్డి, బత్తిని అజయ్‌కుమార్, ఒర్గాలు యాకయ్య, ఆవుల సాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రౌతు రమేష్ కుమార్‌కు ఘన సన్మానం

హసన్ పర్తి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త).

హసన్పర్తి మండలంలోగత 33 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో హెల్పర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, క్రమశిక్షణతో, అంకితభావంతో సేవలందిస్తూ లైన్ ఇన్స్పెక్టర్ స్థాయి వరకు ఎదిగి, వినియోగదారుల మన్ననలు పొందిన రౌతు రమేష్ కుమార్ ఇటీవల పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం రోజు, ఉద్యోగ సంఘాలు, ఇతర పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు తంగళ్ళపల్లి కుమారస్వామి, లక్ష్మణ్, పాపి శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రౌతు రమేష్ కుమార్ కేవలం ఉద్యోగ బాధ్యతలకే పరిమితం కాకుండా, గొప్ప సామాజిక స్పృహతో డి బి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ఇతర సేవ సంఘాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని ప్రశంసించారు. సాధారణంగా ఉద్యోగులు తమ విధి నిర్వహణకే పరిమితమవుతారు. అయితే రమేష్ కుమార్ మాత్రం ఉద్యోగ ధర్మంతో పాటు సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, ఆయా గ్రామాల ప్రజల విశ్వాసం, ఆదరణ పొందిన అరుదైన వ్యక్తి అని పేర్కొన్నారు. ఉద్యోగానికి విరమణ ఉన్నా, ప్రజాసేవకు విరమణ ఉండదని, భవిష్యత్తులోనూ తన అనుభవాన్ని సమాజ హితానికి వినియోగించుకుంటూ, సంఘ సేవలో ముందుండాలని ఆయనను కోరారు. అనంతరం సంఘ సభ్యులు రమేష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ తనకు ఇంతటి గౌరవప్రదమైన సన్మానం చేసిన ఉద్యోగ సంఘ నాయకులకు, సంఘ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలోసదానందం, ఒదెలు, ఐలయ్య, బ్రహ్మం, రాజిరెడ్డి, వెంకటేశం, లక్ష్మణ్ కుమార్ స్వామి పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్

నరసింహుల పేట డిసెంబర్ 28 (ప్రభాతవార్త)

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ అన్నారు ఆదివారం



మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పార్టీ ఆవిర్భావం నుండి అధికారంలో ఉన్నా లేకపోయినా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ యువజన నాయకులు చిర్ర సతీష్ గౌడ్ సర్పంచులు రాజేందర్ లచ్చు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న గౌడ్ అనిల్ వెంకన్న రమేష్ శీను పాల్గొన్నారు.

## రైతులకు యాప్ ద్వారా యూరియా పంపిణీ

నరసింహుల పేట డిసెంబర్ 28 (ప్రభాతవార్త)



నేటి నుండి రైతులకు యాప్ ద్వారా యూరియా అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరికి యూరియా అందించేందుకు ప్రభుత్వం యాపను ప్రవేశ పెట్టడం జరిగిందని దీనిని రైతులు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### బొజ్జన్నపేట సర్పంచ్ పల్లెల్ల విజయ

నరసింహుల పేట డిసెంబర్ 28 (ప్రభాతవార్త)



ప్రభుత్వం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో బొజ్జన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దానని బొజ్జన్నపేట సర్పంచ్ పల్లెల విజయ అన్నారు ఆదివారం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రజల పాలకవర్గం సహకారంతో ఐదు సంవత్సరాలలో మండలంలోని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని అన్నారు.

## ఎరువుల బుకింగ్ యాప్ పై శిక్షణ

నెల్లికుదురు, డిసెంబర్ 28, (ప్రభాతవార్త)

ఎరువుల బుకింగ్ యాప్ పై నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల పరిధిలోని ఎరువుల షాపు డీలర్లకు మరియు వ్యవసాయ శాఖ అధికారులకు ఉమ్మడిగా నెల్లికుదురు రైతు వేదిక కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి, నెల్లికుదురు మండలంకు ఇంచార్జి వ్యవసాయ అధికారి అయినా భూక్య మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆదేశానుసారం రేపటి నుండి మన మహబూబాబాద్ జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల అమ్మకాలు చేపట్టాలని దానికనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు మన మహబూబాబాద్ జిల్లా మరియు మిగతా ఐదు జిల్లాలలో రేపటి నుండి కేవలం యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరిగే క్రమంలో మన మండలంలో యూరియా బుకింగ్ చేసుకున్న రైతులకే ఎరువులు సరఫరా చేయాలని ఎటువంటి లింకులు పెట్టకుండా ఇవ్వాలని సూచించారు దీనికి గ్రామాలలో ఉన్న యువత వాలంటీర్స్ గా ముందుకు వచ్చి తోటి రైతులకు యూరియా బుకింగ్ చేసే విధంగా సహాయం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు రెండు మండలాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రెండు మండలాలకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు



# మెప రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ముదిరాజ్ సర్పంచ్లకు ఘన సన్మానం

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28**

ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలో నీ గట్టికల్లు సర్పంచ్ చెవ్వ హేమలత కాశీనాధ గారిని




మెప అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం, తరపున ఘనంగా సన్మానించారు, రాష్ట్రంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు, విద్యాపరంగా, రాజకీయపరంగా, ఎదుగుదల చూపించాలని, ఈ యొక్క మెప ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేసి ముదిరాజుల ఉత్సాహవంతంగా ఇలా ముందుకు సాగే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పల్లె పల్లెల నిర్వహిస్తామని తెలియజేశారు. మీ యొక్క గ్రామాలకు ముదిరాజులు నిస్వార్థంతో నిజాయితీతో సేవ చేయాలని మేప అధ్యక్షులు కార్యవర్గం ఆశీర్వదించారు.

# ప్రజావాణి నిర్వహించనున్న రాయపర్తి గ్రామ సర్పంచ్

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28**

గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు, ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా సోమవారం 29 122025 నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో .."ప్రజా వాణి" కార్యక్రమం నిర్వహించబడును. కావున గ్రామ ప్రజలు తమ సమస్యలను పంచాయతీ పాలక మండలి దృష్టికి తీసుకురావాలని మనవి. అట్టి సమస్యల పరిష్కారానికి పాలకవర్గం, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కృషి చేయడం జరుగుతుంది పాలకవర్గం పరిధిలో తీర్చలేని సమస్యలను, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం. ఉదయం 9 తిలీ నుండి 12 శిలీ వరకు ఇట్లు రాయపర్తి గ్రామ సర్పంచ్ మరియు పాలక వర్గం

# ఉత్తమ వాకర్స్ అవార్డు గెలుచుకున్న వాకర్స్

**హసన్ పర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త.**

డిస్ట్రిక్ట్ 303 కాన్ఫరెన్స్ అవార్డ్స్ ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమం లో ఉత్తమ వాకర్స్ అవార్డ్స్ ను కిట్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని, అంతేకాకుండా బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమళ్ళ సుదీర్ ఎంపిక చేయడం జరిగిందని డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి తెలిపారు . ఆమె చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం తమకు సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు తెలిపారు .ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు . ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ సెక్రటరీ రాంచందర్ డిస్ట్రిక్ట్ లీడర్లు, ఐబీఎం గ్లోబల్ హెడ్ శ్రీనివాస్ పెద్ది,కిట్స్ వాకర్స్ మాజీ ప్రెసిడెంట్ పుల్ల దుర్గారామ్, సభ్యులు మేకల ప్రకాష్ ఇంకా వివిధ క్లబ్స్ నుంచి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.




# గబ్బిలాల మడుగు జాతరకు ఏర్పాట్లు

**గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు శివారులో గల గబ్బిలాల మడుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహణ గురించి అవసరమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆదివారం జాతర ప్రాంగణంలో నిర్వహించిన జాతర కమిటీ, పూజారుల కమిటీ సమావేశంలో జాతర నిర్వహణ గురించి



చర్చించారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులను లాంఛనంగా ప్రారంభించారు. సమావేశంలో జాతర నిర్వహణ తేదీలను ప్రకటించారు. మేడారం పెద్ద జాతరకు అనుబంధంగా గత రెండు దశాబ్దాలుగా గబ్బిలాల మడుగు సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహణ ను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా మేడారం మహా జాతర మరో నెల రోజుల్లో జరగనున్న క్రమంలో ఇక్కడ కూడా జాతర నిర్వాహణకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు జాతర కమిటీ, పూజార్ల కమిటీ సిద్ధమైంది. గబ్బిలాల మడుగు జాతర జనవరి 28న ప్రారంభమై అదే నెల 31 వరకు కొనసాగుతుందని కమిటీ తెలిపింది. 28న మచ్చర్ల నుండి పగిడిద్దరాజు, బొల్లెపల్లి నుండి సారాలమ్మ తల్లిని గద్దెలపైకి చేర్చడం జరుగుతుందని, 29న మచ్చర్ల అడవి నుండి వనం ను, కుచ్చల గుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె పైకి తరలించడం జరుగుతుందని, 30న భక్తులకు తల్లుల దర్శనం ఉంటుందని, ఆ తెల్లవారి తల్లులు మన ప్రవేశం చేస్తారని తెలిపారు. గబ్బిలాల మడుగు జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు వీరస్వామి, పూజారుల కమిటీ అధ్యక్షుడు కొట్టెం కృష్ణ, పూజారులు రమేష్, వీరస్వామి, అశోక్, లక్షి ్మ, పద్మ, కమిటీ సభ్యులు భూపాల్, వీరస్వామి, భద్రయ్య, శ్రీను, చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఒకటైన ఎస్సీ, ఎస్టీ రెండు వర్గాలు

## ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర నాయకులు బట్టు స్వామి, గడ్డం

**తిరుపతిడిసెంబర్ 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉద్యోగుల శ్రేయస్సు కోసం టిజిఎస్ ఆర్టిసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ 2400/90, మరియు 1068/13 సంఘాల మధ్య జరిగిన ఆదివారం సికింద్రాబాద్లోని పంచవటి రెసిడెన్సీలో జరిగిన సమావేశంలో ఒప్పందము జరిగిందని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బట్టు స్వామి, గడ్డం తిరుపతి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. సంఘము యొక్క ఇరు వర్గాల రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, పెద్దలు కలిసి రెండు సంఘాలను పిలిచి ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల శ్రేయస్సు ధృష్టిలో పెట్టుకుని రెండు సంఘాలను ఒకే సంఘంగా తీర్మాణం చేయడం జరిగినది అని అన్నారు. ఇరు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు దీనిని ఆమోదించడం జరిగినది. ఈ సంఘాలు ఒకే సంఘం గా అవతరించినందున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర జిల్లా నాయకుల అద్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కోవడం జరుగుతుంది. సభ్యుల తీర్మానం ప్రకారము రాష్ట్ర కమిటి ఇరువర్గాల వారికి ఆమోద యోగ్యంగా ఉండేటట్లు చూడాలని సంఘ పెద్దలు చొరవ చూపాలనీ తీర్మాణం చేయడం జరిగినది. సంగం లెటర్ ప్యాడ్ మీద రెండు సంఘాల నెంబర్లు 2409/1068 ఉండే విధంగా ఆమోదం తెలపడం జరిగినది " ఇరు సంఘాల అధ్యక్షులు అధ్యక్షులు దుబ్బాక యాదయ్య మరియు కె కృష్ణ గార్ల ఆధ్వర్యంలో ఒప్పంద పత్రం రాసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర పద్మాకర రావు ,గడ్డం శ్రీనివాస్ ,పి సుభాష్ , సుద్దాల సురేష్ , వి బాబు, బట్టు స్వామి , గడ్డం తిరుపతి, కే. సత్యనారాయణ, వి. లాలయ్య , పి ప్రభాకర్ లు పాల్గొన్నారు అని తెలియజేశారు.






# మిత్రుడి తల్లి మృతి పట్ల నివాళి

**కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవా**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లోని కంచ వీరన్న యాదవ్



మాతృమూర్తి కంచ మల్లమ్మ శనివారం అనారోగ్యం తో మరణించగా అతని చిన్ననాటి మిత్రులు ఆయనను కలిసి పరామర్శించారు. మల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరన్న మిత్రులు చాగంటి రాములు, గొట్టం సుభాష్,గొట్టం లక్ష ్మన్,చిలువేరు సమ్మయ్య గౌడ్, బీరయ్య, వీరన్న,ఉప్పరపల్లి వార్డు సభ్యులు పలుస వెంకన్న గౌడ్,బోనగిరి దేవేందర్,బైరు రాజు, తండ సంపత్,తండ శ్రీనివాస్,కంచ భద్రయ్య, కంచ కట్టయ్య,పలుస సంపత్,ముదురుకోళ్ల సంతోష్,సందీప్,మంద విక్రమ్,నాగబాబు,యండి.శబ్బీర్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి బుకింగ్ యాప్ ద్వారా యూరియా

**గంగారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

గంగారం మండలంలోని వ్యవసాయ రైతులకు యూరియా, ఫర్టిలైజర్ కొనుగోలు కోసం కొత్తగా బుకింగ్ యాప్ ప్రారంభించడం జరుగుతున్నదని, ఈనెల 29 నుండి ఈ యాప్ ద్వారా రైతులు ముందుగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వేణు తెలిపారు. యాప్ ద్వారా మాత్రమే యూరియా కొనుగోలు, అమ్మకాలు జరగాలని డీలర్లను ఆదేశించారు. తక్కువ సమయం లో తక్షణమే యూరియా పొందేలా ఈ యాప్ సహాయపడుతుందని తెలిపారు.



# అనుమానాస్పద హత్య కేసులోనిందితుడు రిమాండ్

**కారేపల్లి : డిసెంబర్28 ప్రభాతవార్త**

అనుమానాస్పద హత్య కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం జైలుకు తరలించారు. . దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండలం రూప్లాతండా కు చెందిన భూక్యా హరిదాస్ కొంతకాలం క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, పోలీసులు ఈ కేసును చేదించి, అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోత్ శంకర్ ను శనివారం రాత్రి రిమాండ్ చేసినట్టు కారేపల్లి సీఐ నూనావత్ సాగర్ తెలిపారు. కారేపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సిఐ మాట్లాడుతూ భూక్యా హరిదాసు మృతి కేసులో విచారించగా, పూర్తి సాక్షాధారాలు సేకరించిన తరువాత, పరారీలో ఉన్న నిందితుడు గుగులోత్ శంకర్ ను పట్టుకొని రిమాండ్ చేసి, ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు.



# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు

**2025 సంవత్సరంలో జిల్లాలో తగ్గిన నేరాల సంఖ్య**

**శాంతిభద్రతలను కాపాడటంలో అంకితభావంతో పనిచేస్తున్నాం**

**2025 సంవత్సరంలో పోలీస్‌శాఖ పనితీరుపై మీడియాతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 28:**

నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. 2025 సంవత్సరంలో పోలీస్‌శాఖ పనితీరుపై ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాదితో పోలిస్తే 2025 సంవత్సరంలో నేరాల శాతం తగ్గినట్లు తెలిపారు. నేరాలకు పాల్పడిన నేరస్థులకు శిక్షలు పడేలాపోలీస్‌శాఖ పకడ్బందీగా పనిచేసిందన్నారు. 2025 సంవత్సరంలో 24మంది నేరాలు నిరూపించి శిక్షపడేలా పనిచేయడం జరిగిందన్నారు. నేరాల నియంత్రణకు పోలిస్‌శాఖ చేసిన ప్రయత్నాలు ఫలించయన్నారు. 2024 సంవత్సరంలో పోలీస్తే తీవ్రమైన నేరాలు 45శాతం తగ్గయన్నారు. గతేడాది 9,681 ఫిర్యాధులు పోలీస్‌స్టేషన్లల్లో నమోదైతే 2025లో 10,299 ఫిర్యాధులు నయోదుఅయ్యాయన్నారు. ఫిర్యాధులు పెరిగిన ఎఫ్ఐఆర్‌ల సంఖ్య తగ్గిపోయాయని తెలిపిన ఎస్పీ 2024లో 3,293 ఎఫ్ఐఆర్‌లు నమోదైతే 2025లో 3,134 ఎఫ్ఐఆర్‌లే నమోదు అయ్యాయన్నారు. జిల్లాలో గతేడాదితో పోలీసేనత మహిళలపై జరుగుతున్న దాడుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. 2024లో మహిళలపై 265 దాడులకు సంబంధించి కేసులు నమోదు అయితే 2025లో 252 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. జిల్లాలో గతేడాదితో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య తగ్గిందన్న ఎస్పీ 5శాతం కేసులు తగ్గయన్నారు. అక్రమ ఇసుక, రేషన్‌బియ్యం రవాణాను అడ్డుకున్నమన్న ఎస్పీ అక్రమార్కులపై కేసులు నమోదుచేసి చర్యలు తీసుకున్నమన్నారు. జిల్లాలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు, స్థానిక సంస్థల ఎన్నికలను పోలీస్‌శాఖ సమర్ధవంతంగా నిర్వహించిందని సహచారపోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. మేడారం జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరకు జిల్లా మీదుగా వెళ్లే భక్తుల కోసం ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ సన్నద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నరేష్,డిఎస్పీలు సంపత్‌రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణిలో పైలెట్ ప్రాజెక్టుగా మహబూబాబాద్ జిల్లా ఎంపిక

**-ఎరువుల డీలర్లకు యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన**

**- వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



యూరియా పంపిణీలో మహబూబాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని రైతువేదికలో ఎరువుల డీలర్లకు యూరియా బుకింగ్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కొరకు ఇబ్బంది పడకుండా వ్యవసాయ శాఖ యూరియా బుకింగ్ యాప్‌ను తీసుకొచ్చిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుండే జిల్లాలో అన్ని ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉన్న యూరియాను తాము సాగుచేసే పంటలకు బుకింగ్ చేసుకొని పొందవచ్చని తెలిపారు. యూరియా అవసరం ఉన్న వారు ప్లే స్టోర్ నుండి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని రైతు లాగిన్‌లో తమ దగ్గరగా అందుబాటులో యూరియా ఉన్న డీలర్ వద్ద పొందవచ్చని తెలిపారు. సందేహాలు ఏమైనా ఉంటే తమ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఏఈవోలు సాయిప్రకాష్, రెడ్యనాయక్, డీలర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి అమల్లోకి యూరియా యాప్

**వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి**

**యాప్ ద్వారా రైతులకు అందుబాటులో యూరియా**

**అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటి డిసెంబర్28 ప్రభాతవార్త**




వరంగల్ జిల్లా లో సోమవారం(నేడు)నుండి యూరియా యాప్ అమలులోకి రానున్న ఒదున సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదివారం కలెక్టరేట్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోని వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏలు,వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూరియా యాప్ నిర్వహణలో వ్యవసాయ శాఖ,ఎరువుల డీలర్ల పాత్రను కలెక్టర్ కూలంకుశంగా వివరించారు.ఆండ్రాయిడ్ వర్షన్ స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అని టైప్ చేసి యూరియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.సొంత భూమిలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్‌డీఎస్ రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అయి,యాసంగి పంట వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అనంతరం ఎరువుల డీలర్ల జాబితా,యూరియా బస్తాల స్టాక్ వివరాలు యాప్‌లో కనిపిస్తాయని,సాగుకు అవసరమైన యూరియాను దఫాల వారీగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యూరియా బుకింగ్ అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి నెంబర్ లభిస్తుందని పేర్కొన్నారు.రైతులు ఆ బుకింగ్ ఐడి నెంబర్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని తాము యూరియా బుక్ చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియా పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యూరియా యాప్‌ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు.అలాగే వ్యవసాయ శాఖ అధికారులు మరియు వాలంటీర్లు రేపటి నుండి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి, యూరియా యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

# వామ్మో... పెద్దపులి

**జడల్ పేట శివారులో సంచారం**

**వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఆడెద్దుపై దాడి. ఎద్దు మృతి**

**బెంబేలెత్తుతున్న మండల ప్రజలు, రైతులు, కూలీలు**

**సురక్షితంగా ఉండాలని ఎస్పి సంకీర్త్ ఆదేశాల జారీ**

**రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు, పోలీసులు**

**ఎందుకు పోస్టుమార్టం నిర్వహించిన వెటర్నరీ వైద్యులు**

**చిట్యాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**







మండలంలోని జడల్ పేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పెద్దపులి శనివారం రాత్రి నుండి సంచరిస్తుంది. ఇందుకు నిదర్శనంగా గాంధీనగర్ గ్రామానికి చెందిన బోట్ల రాజపోశయ్య కు చెందిన కాడెద్దును పెద్దపులి దాడి చేసి చంపేసింది. దీంతో మండలంలోని చుట్టుపక్క గ్రామాలైన జడల్ పేట భీష్మ నగర్, రామచంద్రపురం, నైన్ పాక, అందుకు తండా, చైన్ పాక, కాల్వపల్లి గ్రామాల ప్రజలు ఆందోళనకు గురై బెంబేలెత్తుతున్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు, స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలో నీ జడల్ పేట గ్రామ శివారు గాంధీనగర్ కు చెందిన బొట్ల రాజ పోచయ్య తనకు ఉన్న పాడి ఆవు, కాడెద్దును శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లాడు. రాత్రి పొద్దుపోయే వరకు అక్కడే ఉండి , సాయంత్రం వాటిని పొలం వద్ద చెట్టుకు కట్టివేసి వచ్చినట్లు రాజపోచయ్య తెలిపాడు. ఆదివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లేసరికి కాడెద్దు మృతి చెంది ఉందని, మెడ భాగంలో గాయమై ఎద్దు కనిపించిందని పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఎద్దు మృతి చెందిన విధానాన్ని, అక్కడికి చేరుకున్న కాళీ వేలిముద్రలు పరిశీలించి పెద్దపులిగా తేల్చారు. పెద్దపులి ఎటువైపు నుండి చేరుకుందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే సంఘటన స్థలం నుండి 20 మీటర్ల వరకు కోడెద్దును లాక్కుపోయే శక్తి పెద్దపులికే ఉంటుందని నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో చిట్యాల మండలంలో పెద్దపులి సంచరిస్తుందనే సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పోలీస్ అధికారులను, ఫారెస్ట్ అధికారులను అప్రమత్తం చేశారు. రాత్రి వేళల్లో పంట పొలాలకు నీళ్లు పెట్టే రైతులు వెళ్లకూడదని సూచించారు. రాత్రి వేళల్లో ప్రయానికులు ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని కోరారు. పెద్దపులి ఆచూకీ కనిపిస్తే పోలీసులకు 100 కు కాల్ చేయాలని తెలిపారు. పొలం వద్ద పెద్దపులి దాడిలో మృత్యు వాత పడిన కాడెద్దుకు అక్కడే పశు వైద్య అధికారి అప్పని అజయ్ ఫారెస్ట్ అధికారుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమోళి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జ్యోతి, బీట్ ఆఫీసర్ లు పద్మ, కార్తీక్, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, ఈశ్వరయ్య, ఏఎస్ఐ సమ్మిరెడ్డి ఫారెస్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.